సాక్షి 24|7

వికారాబాద్

ఆదివారం 27-8-2017

జై జై గణేశా..

వివరాలు 8-9లో ▶



వినాయక ఉత్సవాలు జిల్లాలో భక్తి శ్రద్ధల మధ్య కనులపండువగా సాగుతున్నాయి. 'సాక్షి' పిలుపునకు అనూహ్య స్పందన కనిపించింది. 'మట్టి విగ్రహాలను నెలకొల్పాం.. పర్యావరణాన్ని రక్షిస్తాం' అంటూ చాలా మంది సెల్ఫీలతో గణనాథులను వాట్సాప్ చేశారు.



వర్షాభావ పరిస్థితులకు తోడు జీఎస్టీ దెబ్బ రైతన్నను కోలుకుండా చేస్తోంది. కూలీల కొరత, అధిక కూలి డబ్బులు చెల్లించాల్సి రావడంతో వ్యవసాయం గిట్టుబాటు కావడంలేదని అన్నదాతలు ఇప్పటికే గగ్గోలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో పెట్టుబడులు తగ్గించడమే కాకుండా దిగుబడులను గణనీయంగా పెంచడానికి వ్యవసాయశాఖ ద్వారా ఆధునిక యంత్ర పరికరాలను రైతులకు సబ్సిడీపై అందిస్తోంది. అయితే జీఎస్టీ దెబ్బకు వీటి ధరలు పెరిగిపోయాయి. ఈ భారం భరించలేక రైతులు పాత పద్ధతుల్లోనే సాగుకు ఉపక్రమిస్తున్నారు. వ్యవసాయ యంత్ర పరికరాలపై జీఎస్టీ భారాన్ని తగ్గించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

- పిరమైన వ్యవసాయ యంత్ర పరికరాలు
- భారంగా మారిన వస్తుసేవల పన్ను
- రైతుల దరికిచేరని జీఎస్టీ ప్రయోజనాలు
- సాగు భారంగా మారిందంటున్న రైతులు

ధరల దరువు

సాక్షి, వికారాబాద్:

జిల్లాలో వ్యవసాయ వెల్లడించిన గణాంకాల ప్రకారం 1.73 లక్షల వ్యవసాయ యోగ్యమైన భూమి ఉంది. ఇటీవల నిర్వహించిన రైతు సమగ్ర సర్వే ప్రకారం జిల్లాలో 1,72,000 మంది రైతులు ఉన్నట్లు లెక్క తేలింది. గతేడాది జిల్లాకు వ్యవసాయ సాగు యంత్ర పరికరాల కోసం ప్రభుత్వం రూ.5 కోట్లు కేటాయించింది. కాగా వీటిలో ఒకసారి రూ. కోటి, ఇటీవల రూ.2 కోట్లు మాత్రమే విడుదల చేసింది. జిల్లాలోని రైతాంగానికి 72

మిగతా 2వ పేజీలో ▶

సేంద్రియానికి సహకారం

- పీకేవీవై పథకం రైతులకు వరం
- విత్తన ఉత్పత్తి భాండాగారంగా తెలంగాణ
- కేంద్ర కార్మిక శాఖ మంత్రి దత్తాత్రేయ
- ఏకలవ్య ఫౌండేషన్‌లో భూమి పూజ
- కంది బోర్డుకు కేంద్రం సానుకూలం : ఎంపీ కవిత

2లో



భవన నిర్మాణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న దత్తాత్రేయ

ఓమోస్తరు వర్షాలు

వికారాబాద్ అర్బన్:

జిల్లా వ్యాప్తంగా శుక్ర, శనివారాల్లో ఓ మోస్తారు వర్షాలు పడ్డాయి. మోమిన్‌పేట మినహాయిస్తే జిల్లాలోని అన్ని మండలాల్లో తక్కువ వర్షపాతమే నమోదైంది. భారీ వర్షం పడేలా రెండు రోజులుగా మేఘాలు కమ్ముకున్నా పెద్దగా వర్షాలు పడలేదు. నిరంతరంగా చిన్నపాటి వర్షం మాత్రం కురిసింది. శనివారం సాయంత్రం ఆరు గంటల సమయంలో అరగంట పాటు భారీ వర్షం పడింది. ఇంత వర్షం పడ్డప్పటికీ.. జిల్లాలో ఎక్కడ కూడా చెరువులు, కుంటల్లోకి పెద్దగా నీరు చేరుకోలేదు. ఇలాగే మరో రెండు రోజులు లేదా ఓ భారీ వర్షం పడితేగాని చెరువుల్లోకి నీరు వచ్చే పరిస్థితి కనపడడం లేదు.

మర్పల్లి: 24.4 మి.మీ, మోమిన్‌పేట : 72.0, నవాబుపేట:22.0, వికారాబాద్ : 29.4, పూడూరు : 37.8, పరిగి : 8.6, కుల్కచర్ల : 26. 4, దోమ : 22.8, బొంరాసిపేట : 7.0, ధారూ రు: 32.4, బంట్వారం :23.0,పెద్దేముల్: 22.4, తాండూరు : 25.4, బషీరాబాద్:23.0, యాలాల : 21.2, కొడంగల్ : 13.6, దౌల్తాబాద్‌లో 29.2 మిల్లీమీటర్ల వర్షంపాతం నమోదైంది.



ప్రకృతికాంత సిగలో పచ్చగన్నేరు పూలు

షాబాద్ మండలం ఆస్పల్లిగూడ ఎగ్‌వే కంపెనీ ఆవరణలో పచ్చగన్నేరు పూలు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. చెట్ల నిండా పసుపుపచ్చ వర్ణంలో ప్రకృతిసిద్ధంగా విరగబూసిన పూలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. కొమ్మ కొమ్మకూ పదుల సంఖ్యలో ఉన్న వీటిని తనివితీరా చూసి పులకిస్తున్నారు ఇటువైపు వచ్చేవారు.

- షాబాద్(చేవెళ్ల):

సేంద్రియానికి సహకారం



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి బండారు దత్తత్రేయ



సేంద్రియ మందును కవితకు చూపిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి

తాండూరు/తాండూరు రూరల్: సేంద్రియ సాగుకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తోందని, ఇందు కోసం గతేడాది రూ. 240 కోట్లు ఖర్చు చేసిందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం ఆయన తాండూరు మండలంలోని జినుగుర్తి గ్రామ శివారులోని ఏకలవ్య ఫౌండేషన్ సంస్థలో పరిశోధన.. శిక్షణ భవన నిర్మాణాన్ని నిజామాబాద్ ఎంపీ కవితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దత్తన్న మాట్లాడుతూ పరంపరగత్ కృషి వికాస్ యోజన (పీకేవీవై) పథకం రైతులకు ఒక వరంలాంటిందని తెలిపారు. తెలంగాణలో సేంద్రియ వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఏకలవ్య ఫౌండేషన్ సంస్థలో సేంద్రియ వ్యవసాయంపై శిక్షణ పొందిన విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశాలుంటాయని తెలిపారు. ఇక్కడ జరిగే పరిశోధనలకు ఓఎన్‌జీఎస్ రూ.4 కోట్ల ఆర్థిక సాయం అందించిందన్నారు. తెలంగాణలో రైతు ఆత్మహత్యలకు కారణం అధిక పెట్టుబడులేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కంది పప్పుకు తెలంగాణలోని తాండూరు పేరుగాంచిందని, ఈ విత్తనానికి తెలంగాణ భాండాగారమని తెలిపారు. ఏకలవ్య ఫౌండేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి ఆదిలాబాద్‌లోని ఉట్నూర్‌లో గిరిజనుల కోసం విద్య, వైద్యం కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. ఓఎన్‌జీసీ డైరక్టర్ డాక్టర్ డీ.డీ.మిశ్రా మాట్లాడుతూ.. ఏకలవ్య ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఎకో ఆర్ట్ పథకానికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేంద్రియ వ్యవసాయం దేశానికే ఆదర్శమన్నారు. మంత్రి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సంస్థ ద్వారా రైతులకు శిక్షణ ఇవ్వడం శుభ పరిణామమన్నారు.

సాగునీటిపై పరిపుష్టి సాధిద్దాం..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాగునీటిపై పరిపుష్టి సాధించే విధంగా కృషి చేస్తోందని నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత అన్నారు. రైతుల అభ్యున్నతి కోసం ఏకలవ్య ఫౌండేషన్ వికారాబాద్ జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రధానమంత్రి కూడా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం కోసం వివిధ పథకాలు తీసుకోస్తున్నారని కొనియాడారు. అంతకు ముందు ఆమె తాండూరులో మంత్రి మహేందర్‌రెడ్డి నివాసంలో విలేకరులతో మాట్లాడారు. వరంగల్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల స్థాయిలో తాండూరు మున్సిపాలిటీని ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. తాండూరు ప్రాంతంలో కంది బోర్డు ఏర్పాటు కేంద్రం సుముఖంగా ఉందని, ఇందుకు తమ శక్తివంతన లేకుండా కృషి చేస్తాన్నారు. ఆమె వెంట టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కరణం పురుషోత్తం రావు, నాయకులు రవూఫ్, జుబెర్‌లాల, అమిత్‌శెట్టి, నారాయణరెడ్డి తదితరులున్నారు.

రైతులు బీకారి కాదు..

దేశంలో రైతులు బీకారి కాదని.. రైతులు స్వాభిమానంతో బతకాలని ఆర్ఎస్ఎస్ జాతీయ కార్యదర్శి భాగయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ రైతుల ఆత్మహత్యలను నివారించే లక్ష్యంతో కల్వకుర్తిలో సేంద్రియ సాగు ప్రారంభించామని చెప్పారు. సేంద్రియ వ్యవసాయంపై ప్రభుత్వాలు, అధికారులు, నాయకులు కలిసి ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన రైతులు గ్రామ గ్రామాన సేంద్రియ సాగు విస్తరణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అయితే దళారుల చేతుల్లో మార్కెటింగ్ వ్యవస్థ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలను నిల్వ చేసేందుకు ప్రభుత్వాలు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం తెలంగాణ రాష్ట్రంలో సేంద్రియ వ్యవసాయంతో పంటలు పండించిన రైతులను సన్మానించారు. వారికి సర్టిఫికెట్ కూడా అందజేశారు.

భారీ బందోబస్తు

మండల పరిధిలోని జినుగుర్తి గ్రామ శివారులో ఏకలవ్య ఫౌండేషన్‌లో సేంద్రియ వ్యవసాయంపై పరిశోధన.. శిక్షణ కేంద్రాలకు భూమి పూజ కార్యక్రమానికి కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తత్రేయ రావడంతో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. తాండూరు డీఎస్పీ రామచంద్రుడు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఎస్పీ అన్నపూర్ణ పర్యవేక్షించారు.

2019లో దక్షిణ భారతంలో కమలం వికసిస్తుంది..

దక్షిణ భారతంలో రానున్న రోజుల్లో కమలం వికసిస్తుందని కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తత్రేయ అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని సల్లా గార్డెన్‌లో తాండూరు బిజేపీ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దత్తత్రేయను నాయకులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో బీజేపీ అధికారం దక్కించుకుంటుందన్నారు. బూత్ స్థాయి నుంచి బీజేపీని పటిష్టపరచడం జరుగుతుందన్నారు. అనంతరం కేంద్ర మంత్రికి గొంగళితో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జాతీయ సహకార్యదర్శి భాగయ్య, ఏకలవ్య ఫౌండేషన్ సంస్థ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీ గంగరాజు, కలెక్టర్ దివ్య, తాండూరు సబ్‌కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ, మున్సిపల్ చైర్ పర్సన్ సునీత, గంగరాజుతో పాటు ఏకలవ్య ఫౌండేషన్ సంస్థ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, ఓఎన్‌జీసీ డైరెక్టర్ డాక్టర్ డీడీ మిశ్రా, ఎంపీపీ కోస్గి లక్ష్మమ్మ, సర్పంచ్ పాపమ్మ, ఎంపీటీసీ బాలమణి, ఉప సర్పంచ్ అమృత్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రహ్లాద్‌రావు, ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్, తాండూరు పట్టణ అధ్యక్షుడు బంట్వారం భద్రేశ్వర్, మజ్దూర్ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ చంద్రశేఖర్, తాండూరు మున్సిపల్ కౌన్సిలల్ బొప్పి అంజలి, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి అంతారం లలిత, నాయకులు బొప్పి సురేష్, కృష్ణ ముదిరాజ్, పూజారి పాండు, సుధాకర్‌రెడ్డి, బాల్‌రాజ్, శ్రీకాంత్, వివిధ పార్టీ నాయకులు ఫ్యాట బాల్‌రెడ్డి, నాగారం నర్సింలు, మనోహర్‌రావు, రమేష్ కుమార్, కరణం పురుషోత్తం రావు, రాంలింగారెడ్డి, ధారాసింగ్, ఉత్తమ్‌చందు, ఫౌండేషన్ సంస్థ సభ్యులు వినోద్‌రావు, బోస్, సుబ్బిరామిరెడ్డిలతో పాటు ఆయా గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

బతుకమ్మ పండగ నాటికి మహిళలకు కోటి చీరలు

రాష్ట్రంలో ఉన్న మహిళలకు బతుకమ్మ పండగ నాటికి కోటి బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తామని నిజామాబాద్ ఎంపీ కవిత అన్నారు. శనివారం తాండూరు పట్టణంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో జరిగే బతుకమ్మ పండగను రాష్ట్ర వ్యాప్తంగా వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో మంత్రి మహేందర్‌రెడ్డి తదితరులున్నారు.

ధరల దరువు

▶ మొదటి పేజీ తరువాయి

సబ్సిడీ ట్రాక్టర్లను ఇప్పటికే వ్యవసాయ శాఖ ద్వారా అందజేశారు. ఈ ఏడాది కూడా సుమారు రూ. 6 కోట్లు విలువ చేసే సబ్సిడీ యంత్ర పరికరాలను అందజేయాలని ప్రభుత్వ నిర్ణయించింది. ఇందులో భాగంగా ప్రధానంగా ట్రాక్టర్లు, వీటికి సంబంధించిన పరికరాలు, వరి, మొక్కజొన్న తదితర పంటల కోత యంత్రాలు, పవర్ ట్రిల్లర్స్, టార్పాలిన్ కవర్లు, కస్టమ్ హైరింగ్ సెంటర్స్, ఎడ్ల బండి పరికరాలు తదితర ఆధునిక సాగు యంత్ర సామగ్రిని అందించనున్నారు. ఈ యంత్రాలపై జీఎస్టీలో ధరలు పెంచడంతో రైతులు కొనుగోలుకు వెనుకాడుతున్నారు.

మరింత భారమైన సాగు పరికరాలు

ఉన్న కొద్దిపాటి నీటి వనరులను పొదుపుగా వాడుకోవాలనే లక్ష్యంతో చేపట్టిన సూక్ష్మ సేద్య పథకానికి కూడా జీఎస్టీ దెబ్బపడింది. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం, సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం, మిగతా రైతులకు 75 శాతం సబ్సిడీపై సూక్ష్మసేద్య పరికరాలను అందజేస్తున్నారు. గరిష్టంగా 4 నుంచి 12 ఎకరాలకు రాయితీ ఇవ్వడంతో వందల సంఖ్యలో రైతులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. బిందు, తుంపర సేద్యం పరికరాలపై గతంలో 5 శాతం పన్ను ఉండేది. కాగా.. జీఎస్టీ అమలులోకి వచ్చిన తరువాత 18 శాతానికి పెంచడంతో ఆయా కంపెనీలు వీటి సరఫరాను నిలిపివేశాయి. దీంతో పరికరాలు సరఫరాకాక దరఖాస్తులకు మోక్షం కలుగడంలేదు. ఈ పరికరాలకు 18 శాతం పన్ను విధిస్తుండడంతో రాయితీ పోను అన్నదాతలే ఇంకా డబ్బులను చెల్లించాల్సి వస్తుండడంతో వాటిని తీసుకోవడానికి ముందుకు రావడం లేదు. అదే విధంగా జీఎస్టీ ప్రభావంతో యంత్ర పరికరాలపై సుమారుగా 9 శాతం పన్ను చెల్లించాల్సి వస్తోంది. ఉదాహరణకు రోటోవేటర్ ధర గతంలో రూ.94 వేలు ఉంటే జీఎస్టీ తరువాత లక్షకు పైగా పెరిగింది. అదే విధంగా మినీ రొటోవేటర్ ధర రూ. 50 వేలు ఉండగా, ప్రస్తుతం రూ. 53 వేలు, గుంతలు తవ్వే పరికరం రూ.68 వేల నుంచి రూ. 72 వేల వరకు, వరి మార్పిడి యంత్రం రూ.95 వేల నుంచి రూ.1.72 లక్షల వరకు పెరిగింది. వీటితో పాటుగా క్రిమిసంహారక మందుల పిచికారీ చేసే స్ప్రేయర్ల ధరలు కూడా పెరిగాయి. ఇలా అన్ని యంత్ర పరికరాలపై కొద్దో గొప్పో జీఎస్టీ పన్ను పెరగడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ యంత్ర పరికరాలపై ధరలు తగ్గించాల్సిందిపోయి పెంచడమేమిటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తగ్గే అవకాశం ఉంది

వ్యవసాయ యంత్ర పరికరాలపై జీఎస్టీ అమలు కాకముందుకంటే ధరలు పెరిగిన మాట వాస్తవమే. అయితే రైతులకు సంబంధించినది కాబట్టి వీటి ధరలు తగ్గించే అవకాశం ఉంది. ఈ విషయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమీక్ష చేస్తున్నాయి. అదే విధంగా సూక్ష్మసేద్య పరికరాలు కూడా తగ్గే అవకాశం ఉంది. ఈ తగ్గింపుపై ప్రభుత్వాలే నిర్ణయం తీసుకోవాలి. అమలు చేయాల్సిన బాధ్యత మాత్రం మాది.

– గోపాల్, జిల్లా వ్యవసాయాధికారి, వికారాబాద్



'తుప్పు'పట్టిన నిర్లక్ష్యం!

ఈ చిత్రంలో కనిపిస్తున్న సూచిక బోర్డు పూర్తిగా తుప్పుపట్టిపోయింది. దీంతో అది ఏ ఊరి పేరును సూచిస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ బోర్డు బషీరాబాద్ మండలంలోని గొట్టికఖుర్దు గ్రామం సూచించే బోర్డు. బోర్డు తుప్పు పట్టి నిరుపయోగంగా మారినా పట్టించుకునే వారే కరువయ్యారు. ఆర్అండ్‌బీ అధికారులు రెండేళ్ల క్రితం బషీరాబాద్–తాండూరు రహదారిని నిర్మించారు.. అయితే, రహదారి పొడువున ఎక్కడా ఏ గ్రామానికి సైతం బోర్డు ఏర్పాటు చేయలేదు. ఇప్పటికైనా స్పందించాలి.

-బషీరాబాద్(తాండూరు)

చైల్డ్‌లైన్ చొరవ.. నిలిచిపోయిన బాల్య వివాహం

దౌల్తాబాద్(కొడంగల్): చైల్డ్‌లైన్ చొరవతో ఓ బాల్య వివాహం నిలిచిపోయింది. ఈ సంఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, అధికారుల కథనం ప్రకారం.. దౌల్తాబాద్‌కు చెందిన బాలిక(17)ను బొంరాస్‌పేట మండలం నాందర్‌పూర్‌కు చెందిన ఓ యువకుడి(25)కి ఇచ్చి వివాహం చేసేందుకు ఇరువర్గాల పెద్దలు నిర్ణయించారు.

అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకున్నారు. త్వరలో వివాహం జరగాల్సి ఉంది. బాల్య వివాహం విషయం తెలుసుకున్న చైల్డ్‌లైన్ సిబ్బంది శనివారం దౌల్తాబాద్‌లో బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బాల్య వివాహం ద్వారా జరిగే అనర్థాలను వివరించారు. అమ్మాయి మైనారిటీ తీరాకే వివాహం చేస్తామని రాతపూర్వకంగా హమీపత్రం అధికారులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ ప్రతినిధి హన్మంత్‌రెడ్డి, ఎస్ఐ చంద్రశేఖర్ సిబ్బంది ఉన్నారు.

చిన్న సమస్యే అనుకుంటే..

ప్రాణం పోయింది..

- వాంతులతో చిన్నారికి అస్వస్థత
- ఆస్పత్రికి తరలించడంలో ఆలస్యం
- అంతలోనే పాప కానరాని లోకాలకు

పరిగి:

ఇంట్లో గలగలా అల్లరి చేసే ఆ చిన్నారి అస్వస్థతకు గురైంది. వాంతులు చేసుకోవడంతో చిన్న సమస్యే.. తగ్గుతుందిలే అనుకున్నారు ఆ తల్లిదండ్రులు. ఆస్పత్రికి తరలించడంలో ఆలస్యం జరిగింది.. ఫలితం చిన్నారి ప్రాణం అనంత వాయువులో కలిసిపోయింది. కన్నవారికి తీరని దుఃఖాన్ని మిగిల్చింది. ఈ విషాదకర సంఘటన పరిగి మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లో శనివారం జరిగింది.

అసలేం జరిగింది..?

సుల్తాన్‌పూర్‌కు చెందిన ఇప్పపల్లి నర్సింలు దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కూతురు నిత్యశ్రీ(1), ఓ కుమారుడు(4) ఉన్నారు. ఉన్నంతలో దంపతులు హాయిగా ఉన్నారు. పిల్లలే ఆశగా.. శ్వాసగా బతుకుతున్నారు. వీరి కూతురు నిత్యశ్రీ ఇంట్లో ఎప్పుడూ తన అల్లరితో అందరినీ సంతోషపరిచేది. తన చిట్టిపొట్టి మాటలతో కుటుంబసభ్యులతో పాటు ఇరుగుపొరుగు వారిని అలరించేంది. అంతలో ఏమైందో ఏమో మరి.. శుక్రవారం సాయంత్రం ఉన్నట్టుండి చిన్నారి నిత్యశ్రీ అకస్మాత్తుగా అస్వస్థతకు గురైంది. వాంతులు చేసుకుంది. చిన్న సమస్యే కదా తగ్గిపోతుందిలే అనుకున్నారు తల్లిదండ్రులు. శనివారం ఉదయం వరకు సైతం పరిస్థితిలో మార్పురాకపోవడంతో పరిగిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకొచ్చారు. వైద్యులు పరిశీలించి అప్పటికే పరిస్థితి విషమించిందని గుర్తించారు. వారి సూచన మేరకు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే చిన్నారి ప్రాణం గాలిలో కలిసిపోయిందని నిర్ధారించారు. ముక్కుపచ్చలారని చిన్నారి తమ కళ్ల ఎదుటే చనిపోవడంతో ఆ తల్లిదండ్రులు, కుటుంబీకుల రోదలు మిన్నంటాయి. చిన్నారి మృతదేహాన్ని గుండెలకు హత్తుకొని రోదించిన తీరు అక్కడున్న వారిని కంటతడి పెట్టించింది. అప్పుడే నీకు నూరేళ్లు నిండిపోయాయా.. తల్లీ అంటూ కన్నీటిపర్యంతమయ్యారు. అయితే, చిన్నారి నిత్యశ్రీ వాంతుల వల్లే మృతి చెందిందా...లేదా ఇంకేమైనా సమస్యతో మృత్యువాత పడిందా..? అనే విషయంలో స్పష్టత రాలేదు. అనంతరం పాప మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు.



బాలిక మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్తున్న కుటుంబీకులు

కల్లు తాగి పలువురికి అస్వస్థత

- తనిఖీలు నిర్వహించిన ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్
- విక్రయాలు జరుపరాదని నిర్వాహకులకు ఆదేశం



కల్లును పరిశీలిస్తున్న ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్

బొంరాస్‌పేట(కొడంగల్): మండల పరిధిలోని ఎన్కెపల్లిలో గ్రామస్తులు కొందరు కల్లు తాగి అస్వస్థతకు గురయ్యారు. ఎక్సైజ్ అధికారులు తనిఖీలు చేసి కల్లును పారబోశారు. పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు నమూనాలు పంపారు. వివరాలు.. ఎన్కెపల్లిలో గ్రామానికి చెందిన యాదయ్యగౌడ్, వెంకటయ్యగౌడ్ లైసెన్సు తీసుకొని కల్లు తయారీ, విక్రయాలు జరుపుతున్నారు. అయితే, శుక్రవారం గ్రామస్తులు కొందరు కల్లు తాగారు. రాత్రి కొందరు, శనివారం ఉదయం కొందరు అస్వస్థతకు గురయ్యారు. కల్లు ప్యాకెట్లలో దుర్వాసన వచ్చింది. దీంతో స్థానికులు నిర్వాహకులను ప్రశ్నించగా తమకు సంబంధం లేదని దబాయించారు. కల్లు తాగిన గ్రామానికి చెందిన గొటికె చంద్రయ్య, కరెళి హన్మయ్య, బుగ్గప్ప, కరెళి వెంకటప్ప, సంగెం కాశప్ప, చంద్రప్ప తోపాటు మరో ఎనమిది మంది మహిళలు విరోచనాలు, వాంతులతో అస్వస్థతకు గురై ఆస్పత్రుల్లో చేరారు. స్థానికులు ఈవిషయమై ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పరిగి ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ సిబ్బందితో గ్రామానికి వచ్చారు. సర్పంచ్ వెంకట్‌రెడ్డితోపాటు బాధితులతో మాట్లాడి వివరాలు సేకరించారు. కల్లు రంగు నల్లగా మారడంతో దానిని పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపేందుకు నమూనాలు సేకరించారు. దుకాణంలోని కల్లును పరీక్షించారు. అపరిశుభ్రంగా ఉండడంతో పారబోశారు. కల్లు దుకాణాన్ని మూసివేయించారు. కల్లు విక్రయించరాదని సీఐ నిర్వాహకులను ఆదేశించారు.



కల్లును పారబోస్తున్న పోలీసులు

బైకు ఢీకొని విద్యార్థికి గాయాలు

బషీరాబాద్(తాండూరు): రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ విద్యార్థిని బైక్ ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన శనివారం చోటుచేసుకుంది. వివరాలు.. మండల కేంద్రంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న మాజిద్ శనివారం పాఠశాల ఎదురుగా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్నాడు. అదే సమయంలో అటుగా వచ్చిన ఓ బైక్ అతడిని ఢీకొనడంతో ఎడమ కాలుకు గాయాలయ్యాయి. బైక్ నడుపుతున్న యువకుడు మాజిద్‌ను చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించాడు. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

జీపు ఢీకొని కాంగ్రెస్ నాయకుడికి..

జీపు ఢీకొనడంతో ఓ కాంగ్రెస్ నాయకుడు గాయపడ్డాడు. వివరాలు.. మండలంలోని గంగ్వార్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి శనివారం రాత్రి 7 గంటలకు బషీరాబాద్ నుంచి స్వగ్రామానికి బైక్‌పై వెళ్తున్నాడు. వెనక నుంచి వచ్చిన జీపు అతడి బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో రంగారెడ్డి కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. జీపు డ్రైవర్ చాంద్ తన వాహనంలో అతడిని బషీరాబాద్ ఆస్పత్రికి తరలించారు. అనంతరం కుటుంబీకులు మెరుగైన చికిత్స కోసం నగరానికి తరలించారు. ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ షర్ఫొద్దీన్ తెలిపారు.



గాయపడిన విద్యార్థి మాజిద్

సారా విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

బొంరాస్‌పేట(కొడంగల్): సారా విక్రయిస్తున్న ఇద్దరు మహిళలను పోలీసులు అరెస్టు చేశారు. వివరాలు.. శనివారం మండల పరిధిలోని నాందార్‌పూర్ అనుబంధ బోడబం తండాలో ఉదయం సారా అమ్ముతున్నారనే సమాచారంతో పరిగి ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేశారు. తండాకు చెందిన హీరీబాయి, హేమిబాయి ఇళ్లలో సారా విక్రయిస్తున్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సై షాకీర్, సిబ్బంది ఉన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం
29.5°/21.1°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫేరీ

నక్కర్తమేడిపల్లిలో ఫార్మా సందడి



నక్కర్తమేడిపల్లి పంచాయతీ కార్యాలయం ఎదుట పట్టా రైతులు



అధికారులకు అంగీకార పత్రాలు అందజేస్తున్న రైతు

- పట్టా భూములు ఇచ్చేందుకు రైతుల ఆసక్తి
- అంగీకార పత్రాలిచ్చిన పలువురు అన్నదాతలు

యాచారం(ఇబ్రహీంపట్నం): మండలంలోని నక్కర్తమేడిపల్లిలో ఫార్మా సందడి నెలకొంది. పట్టా భూములు ఇవ్వడానికి రైతులు ఆసక్తి చూపిస్తున్నారు. గ్రామంలోని పట్టా భూముల సేకర ణకు రైతుల ఇంటిం టికి తిరగాలని అధికారులు నిర్ణయిం చినప్పటికీ.. ఆ శ్రమ లేకుండానే భూములు ఇచ్చేలా రైతులు ముందుకు వస్తున్నారు. మం గళవారం నుంచి గ్రామంలో ఆయా మండలాల తహసీ ల్దార్ల ప్రత్యేక బృం దం పట్టా భూముల సేకరణకు పర్యటించనుం ది. నాలుగు రోజుల్లోనే 200 మందికి పైగా పట్టా రైతులు 500 ఎకరాలకు పైగా భూమి ఇస్తామని స్వయంగా అధికారుల వద్దకు వచ్చి అంగీకార పత్రాలు ఇచ్చారు. శనివారం నక్కర్తమే డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట రైతుల సందడి నెలకొంది. పలు సర్వే నంబర్లల్లో పట్టా భూములున్నా రైతులు తమ పట్టా దారు, పాసుపుస్తకాలను తీసుకుని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చారు. తమ పట్టాదారు, పాసుపుస్తకాల్లో ఉన్న భూముల ఎక రాల వివరాలు తెలుసుకుని భూము లు ఇచ్చే విధంగా అధికారులు అంగీకా ర పత్రాలు అందజేశారు. రైతులు కూడా ఉమ్మడిగా వచ్చి భూములు ఇవ్వడానికి అంగీకార పత్రాలు రాసి ఇచ్చారు. వచ్చే నెల గ్రామం ఫార్మాపై కాలుష్య నియంత్రణ బోర్డు ప్రజాభి ప్రాయ సేకరణ చేయనున్న నేపథ్యంలో ఆలోపే సేకరించాల్సిన 2,225 ఎకరాల పట్టా భూమిని సేకరించడానికి అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు.

100 మంది చొప్పున ఆర్డర్

నక్కర్తమేడిపల్లి గ్రామ పట్టా రైతులకు పరిహార చెక్కులు ఇవ్వడానికి ఇబ్ర హీంపట్నం ఆర్డీఓ మధుకర్‌రెడ్డి ఆర్డర్ జారీ చేయడానికి రెడీ అవుతున్నారు. ప్రభుత్వం పట్టా రైతులకు పరిహారం చెక్కుల జారీ పవర్ ఆర్డీఓకే అప్పగిం చిన దృష్ట్యా అంగీకార పత్రాలు ఇచ్చిన రైతులపై ఆర్డర్ జారీ చేయడానికి చక చకా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గ్రామంలో సేకరించాలిన 2,200 ఎక రాలకుపైగా ఉన్న పట్టా భూమికి 100 మంది రైతుల చొప్పున ఆర్డర్ పాస్ చేసి పరిహారం చెక్కులు అందజేసేలా చూస్తున్నారు. ఇన్నాళ్లు టీఎస్‌ఐఐసీ–జాయింట్ కలెక్టర్ ఉమ్మడి సంతకా లతో ఫార్మా భూ బాధితులకు పరి హారం చెక్కులు అందజేసేవారు. భూములు రిజిస్ట్రేషన్లు చేసినా పరి హారం చెక్కులు త్వరలో వచ్చేవి కావు. దీంతో భూములు ఇచ్చే ఆసక్తి ఉన్న ప్పటికి చెక్కుల జాప్యంతో రైతులు పెద్దగా ఆసక్తి చూపే వారు కాదు. కానీ ప్రస్తుతం ఆర్డర్ పాస్ చేసి పట్టా రైతు లకు పరిహారం చెక్కులు ఇచ్చే పవర్ ఆర్డీఓకే ఉండటంతో రైతులు తమ భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. గ్రామంలోని పట్టా భూములు ఫార్మాకు కచ్చితంగా పోతాయని పసిగట్టిన రైతులు ఈ భూములను అమ్మితే వచ్చే డబ్బులతో నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో తక్కువ ధరలకు భూముల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు.

నాణ్యమైన విద్య అందించాలి

హైదరాబాద్: మారుతున్న పరిస్థితులకనుగుణంగా పోటీ ప్రపంచంలో విద్యార్థి నిలదొక్కుకునేలా మరింత నాణ్యమైన విద్య విధానాన్ని అందించాల్సిన అవసరం ఉందని ఆ దిశగా దేశంలోని సార్వత్రిక విశ్వ విద్యాలయాలు పని చేస్తున్నాయ ని ఉత్తరాఖండ్ ఓపెన్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ నాగే శ్వర్‌రావు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం 36వ వ్యవస్థాపక దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నాగేశ్వ ర్‌రావు లెర్నర్ సెంటరిక్ ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ సిస్టమ్– ట్రెండ్స్ అండ్ కన్‌సరన్స్ అనే అంశంపై కీలక ఉప న్యాసం చేశారు. దూర విద్య విధానంలో విద్యార్థి సేవలు నాణ్యమైన మెటీరియల్ విద్యార్థులకు ఉపయుక్తం అన్నారు.

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు:

సహస్రదీపాలంకరణ సేవ– ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు



మున్నూరుకాపు జేఏసీతో మాకు సంబంధం లేదు



మాట్లాడుతున్న కాశెట్టి ఆనంద్‌కుమార్ తదితరులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా, నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయిలో ఉన్న మున్నూరుకాపు సంఘాలన్ని తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ పరిధిలోనే అనుబం ధ సంఘాలుగా పనిచేస్తున్నాయని మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కాశెట్టి ఆనంద్‌కుమార్ తెలిపారు. శనివారం కాచిగూడలోని మున్నూరుకాపు మహాసభ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వందేళ్ల చరిత్ర గల మున్నూరుకాపు మహాసభనే అన్ని సంఘాలకు మాతృ సంస్థఅని, ఇప్పుడు కొత్తగా ఎవరికి వారుగా తమ స్వలాభం కోసం, రాజ కీయ అవసరాల కోసం ఏర్పాటు చేసుకుంటున్న సంఘాలతో మున్నూరుకాపు మహాసభకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కొంతమంది మున్నూరుకాపు జేఏసీ ఏర్పాటు చేసి మహాసభ పేరుతో సంఘాలను ఏర్పాటు చేయడం తగదని, అలాంటి వారి పట్ల మున్నూరుకాపులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ప్రతి నిధులు శ్రీనివాస్‌రావు, ప్రభు, ఆది నాగేష్ కుమార్ పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

ఈ రోడ్డుపై ప్రయాణమెలా?



బంట్వారం: ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో సల్బత్తాపూర్ గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డును ఎక్కడిక్కడ తవ్వి పనులు నిలిపి వేయండతో వాహనాలు కూడా వెళ్లడంలేదు. చిన్నపాటి వర్షానికే రోడ్డంతా బురదమయంగా మారుతోంది. రెండు రోజులుగా ఆర్టీసీ బస్సులు కూడా రావడంలేదు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

కొలువు తీరిన గణనాథులు



అనంతగిరి: ప్రత్యేక అలంకరణలో మహా గణపతి



అనంతగిరి: ఓ ఇంట్లో వినాయకుడికి పూజలు



ధారూర్: మట్టి వినాయకుడితో చిన్నారులు

అనంతగిరి: వికారాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితిని ఘనంగా జరుపుకొన్నారు. ఇళ్లను మామిడి తోరణాలతో అలంకరించారు. వినాయకుడికి ప్రతిష్ఠించారు. ఉండ్రాల పాశం వండి నైవేద్యం సమర్పించారు. విగ్రహాల ముందు వివిధ రకాల పత్రాలు, అనేక రకాల పండ్లు పెట్టారు. అనంతరం పూజలు చేశారు. తమ పిల్లలకు విద్యాబుద్ధులు రావాలని, చక్కగా చదువుకోవాలని మొక్కుకున్నారు. వికారాబాద్‌లో 100 పైగా మంటపాలు ఏర్పాటు చేశారు. మంటపాల వద్ద భక్తి పాటలతో భక్తి సంద్రం లో మునిగారు. వినాయక మంటపాల న్ని విద్యుత్ దీపాలతో, పలు డిజైన్లతో అందంగా అలంకరించారు. పట్టణం లోని ఇంద్రానగర్ కాలనీలో 21 ఫీట్ల భారీ వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

కలెక్టర్, ఎస్పీ ప్రత్యేక పూజలు

పట్టణంలోని పోలీస్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడికి కలెక్టర్ దివ్య దేవరాజన్, ఎస్పీ అన్నపూర్ణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ క్రాంతి కుమార్, ఆర్‌ఎస్‌ఐ ప్రశాంత నారాయణ్‌రాజ్, పోలీసు సిబ్బంది, వారి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని హనుమాన్ మందిరంలోని శ్రీ మహా గణపతి ఆలయంలో నవరాత్రులను పురస్కరించుని ప్రతీ రోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉదయం 6గంటలకు మహాభిషేకం, హోమం, 8.30గంటలకు మహా నివేదనం, మంగళహారతి, తీర్థప్రసాదం వితరణ ఉంటుందని అర్చకులు శ్రీధర్ శర్మ తెలిపారు.

నవాబుపేటలో..

నవాబుపేట: మండలంలోని ఎక్‌మామిడి, చిట్టిగిద్ద, ఆర్కతల, మమ్మదాన్‌పల్లి, నవాబుపేట, గంగ్యాడ, ఎల్లకొండ, లింగంపల్లి, నారెగూడ, అక్నాపూర్, చించల్‌పేట తదితర గ్రామాల్లో గణనాథుడు కొలువు దీరాడు. మంటపాల వద్ద భక్తులు భజనలు, అన్నదానం తదితర కార్యక్రమాలు చేస్తున్నారు.

మోమిన్‌పేటలో..

మోమిన్‌పేట: మండలంలోని 20 పంచాయతీల్లో గణనాథుడు వీధి వీధిన కొలువుదీరాడు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపాల్లో 106 గణనాథులను ప్రతిష్ఠించి భక్తులు పూజలు చేశారు. స్వామి వారికి ప్రీతిపాత్రమైన ఉండ్రాళ్ళు, పత్రితో పూజలు చేశారు.

ధారూరు మండలంలో..

ధారూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయకుని విగ్రహాలను వీధివీధిన నెలకొల్పారు. శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక మంటపాల్లో గణనాథులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు మట్టి వినాయకులను తయారు చేసి పూజలు చేస్తున్నారు.

బంట్వారం, కోట్‌పల్లి మండలాల్లో..

బంట్వారం(కోట్‌పల్లి): వినాయక చవితి పండుగను శుక్రవారం బంట్వారం, కోట్‌పల్లి మండలాల్లో భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. వాడవాడలా గణేష్ మండపాలను నెలకొల్పారు. ఎక్కడ చూసినా గణేష్ పాటలే వినిపించాయి.



బంట్వారం: కోట్‌పల్లిలో వెలసిన గణనాథుడు



నవాబుపేట: ఎక్‌మామిడిలో భక్తుల భజనలు



అనంతగిరి: వివేకవాణిలో మట్టి వినాయకుడు



అనంతగిరి: శివాజీనగర్‌లో ప్రత్యేక పూజలు



మోమిన్‌పేట: ఏన్కతలలో ప్రతిష్ఠించిన లంబోదరుడు

న్యూస్ బాక్స్

బస్టాండ్‌లోని సమస్యలు పరిష్కరించాలి: జేఏసీ



బస్టాండును పరిశీలిస్తున్న జేఏసీ నాయకులు

మోమిన్‌పేట:

మోమిన్‌పేట బస్టాండులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షం వల్ల బస్టాండ్ పూర్తిగా బురదమయమైంది. దీంతో జేఏసీ నాయకులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చినుకు పడితే చాలు బస్టాండ్‌లో రోడ్డు చిత్తడిగా మారుతోందన్నారు. బస్సులు బస్టాండ్‌లోకి వస్తే ప్రయాణికులు బస్సెక్కేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్వచ్ఛందగా కొంతమంది యువకులు బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నా ఆర్టీసీ అధికారులు స్పందించడంలేదని ఆరోపించారు.

బస్టాండ్‌లోని మరుగుదొడ్లకు నీటి సదుపాయం, తాగునీటి వసతి, బస్టాండ్ సమీపంలోని సీసీ రోడ్డు నిర్మాణం తదితర పనులను చేపట్టాలని కోరారు. బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులు పట్టించుకుని వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు సిరాజోద్దీన్, కమ్మరి నారాయణ, వెంకట్, మల్లయ్య, మజార్, చందు, ఖాలేద్, లాయక్‌అలి, శుభాష్‌గౌడు, నారాయణ, రాంరెడ్డి, బ్రహ్మానంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ హైకోర్టు ఏర్పాటు చేయాలి



హైదరాబాద్: రాష్ట్ర విభజన జరిగి మూడేళ్లవు తున్నా హైకోర్టు విభజన జరగకపోవడంతో అనేక కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే హైకోర్టు విభజనకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ హైకోర్టు సాధన కమిటీ చైర్మన్ నజీర్‌ఖాన్, కో- చైర్మన్ జ్యోతికిరణ్, కన్వీనర్ జయవింధ్యాల కోరారు. ఈ మేరకు శనివారం హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు వల్ల తెలంగాణలోని పౌర సమాజం అనేక సమస్యలు ఎదుర్కొంటోందని, సత్వరమే జనాభా దామాషా ప్రకారం న్యాయమూర్తులను నియమించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రతీ పనికి జియో ట్యాగింగ్ తప్పనిసరి

డీఆర్‌డీఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్ రావు

మోమిన్‌పేట(వికారాబాద్): ఉపాధిలో చేపట్టే ప్రతీ పనికి జియో ట్యాగింగ్ తప్పని సరని డీఆర్‌డీఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్ రావు అన్నారు. మండల కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సామాజిక ఆస్తుల కల్పనలో జియో ట్యాగింగ్ ఎంతో ఉపకరిస్తుందన్నారు. వ్యక్తిగత, సమూహిక ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, పశువుల తొట్లు, హరితహారంలో నాటిన మొక్కలు తదితర వాటికి జియో ట్యాగింగ్ చేయడం వల్ల లెక్క పక్కాగా ఉంటుందన్నారు. ఉపాధిలో ఖర్చు చేసిన ప్రతీ పైసాకు లెక్కతో పాటు సామాజిక తనిఖీలకు ఎంతో ఉపకరిస్తుందన్నారు. వర్షాలు కురుస్తున్నందున హరితహారంలో ముమ్మరంగా మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అంజిరెడ్డి, ఈసీ విఠల్‌రావు, టీఏలు, ఎఫ్ఏలు, సీఓలు తదితరులు పాల్గొన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న వేణుగోపాల్‌రావు



ఊరపిచ్చుకల తోరణం!

గ్రామీణ ప్రాంతాల్లోని విద్యుత్ తీగలపై ఊర పిచ్చుకలు వందలాదిగా వాలుతున్నాయి. దీంతో కరెంట్ తీగలు పిచ్చుకల తోరణాలుగా చూడ చక్కగా కనిపిస్తున్నాయి. కనిపిస్తున్నాయి. షాబాద్ మండల కేంద్రంలో విద్యుత్ వైర్లపై ఊరపిచ్చుకలు నిత్యం ఇలా వాలుతున్న దృశ్యాలు స్థానికులను ఆహ్లాదపరుస్తున్నాయి. – షాబాద్(చేవెళ్ల)

కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలి



సెర్ప్ ఉద్యోగులకు సాక్షర భారత్ సంఘం ప్రతినిధుల సంఘీభావం

అనంతగిరి(వికారాబాద్): తమకు కనీస వేతనం రూ.18,500 ఇవ్వాలని వికారాబాద్ జిల్లా గ్రామీణాభివృద్ధి మండల స్థాయి అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చిరంజీవి అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 11 రోజులుగా వికారాబాద్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్నారు. సమ్మెలో భాగంగా సాక్షర భారత్ గ్రామ, మండల కోఆర్డినేటర్ల సంఘం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెర్ప్ హెచ్ఆర్ పాలసీ వర్తింపచేయాలన్నారు. ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాక్షర భారత్ జిల్లా అధ్యక్షుడు వెంకటయ్య, కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు సురేందర్, గోపాల్, సెర్ప్ ఉద్యోగులు శకుంతల, కవిత, సురేందర్, రాకేష్, సుధాకర్, నాగరాజు, పుష్ప తదితరులు పాల్గొన్నారు.



కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

వికారాబాద్: ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని పీఆర్‌టీయూ, టీఎస్‌యూటీఎఫ్, టీయూటీఎఫ్, ఎస్‌టీయూ ఉపాధ్యాయ సంఘాల జిల్లా అధ్యక్షులు శివకుమార్, వెంకట్‌రత్నం, విఠల్, మాణిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలో ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగుల జేఏసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జేఏసీ సమావేశానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఎస్ఏ కాంట్రాక్టు ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా వారికి అండగా ఉంటామన్నారు. ఎంఐఎస్‌లకు, సీఆర్‌పీలకు, ఫోన్ బిల్లులు ఇవ్వాలని, టీఏ, డీఏలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. సీఆర్‌పీలు స్కూల్ కాంప్లెక్స్‌లోనే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు నర్సింహులు, పవన్‌కుమార్, పరమేష్, కాంట్రాక్టు జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు మంచు లక్ష్మి బహిరంగ లేఖ

హైదరాబాద్: మంత్రి కేటీఆర్‌కు సినీ నటి మంచు లక్ష్మి ట్విట్టర్‌లో బహిరంగ లేఖ రాశారు. వినాయక చవితి సందర్భంగా నగరంలో రోడ్లు దెబ్బతింటున్న వైనాన్ని, జరుగుతున్న నష్టాన్ని ప్రస్తావించారు. వినాయక మండపాలు నిర్మించడానికి, స్వాగత ద్వారాలు ఏర్పాటు చేసేందుకు ఇష్టారాజ్యంగా రోడ్లను తవ్వుతున్నారని ఫిలింనగర్ రోడ్ నెం.1లో మోహన్‌బాబు ఇంటి ముందే రోడ్డును తవ్విన దృశ్యాన్ని చూసినట్లు ఆ ఫొటోను కూడా ట్వీట్ చేశారు. అడ్డంగా ఉన్న కేబుల్ వైర్లను, చెట్ల కొమ్మలను కూడా కట్ చేశారని తెలిపారు.

వరదనీటితో జాగారం

హైదరాబాద్: వరుణుడి ప్రకోపానికి సనత్‌నగర్ నియోజకవర్గం వణికిపోయింది. శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. ఇళ్ళలోకి భారీగా చేరిన వరదనీటితో ఆయా ప్రాంతవాసులు రాత్రంతా జాగారం చేశారు. కరెంటు సరఫరా నిలిచిపోవడం తో అంధకారం నెలకొంది. ఈ పరిస్థితి బేగంపేట్ నాలా పరివాహక ప్రాంతాలైన అల్లంతోటబావి, మయూరిమార్గ్, బ్రాహ్మణ్‌వాడీ, ఓల్డ్ కస్టమ్స్ బస్తీ, ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతాల్లో మరోసారి నెలకొంది. అయితే ఆయా ప్రాంతాల్లో ముంపు సమస్య కొత్తేమీ కాదు. కూకట్‌పల్లి నుంచి వచ్చే వరదనీటి కారణంగా పరివాహక ప్రాంతాలైన ఆ బస్తీలను ముంచెత్తడం పరిపాటిగా మారింది.

ముంపు బాధిత ప్రాంతాలపై ముందే హెచ్చరించిన సాక్షి..

కూకట్‌పల్లి నుంచి హుస్సేన్‌సాగర్‌కు వెళ్ళే నాలా బేగంపేట వద్ద డంపింగ్‌యార్డుగా మారిందని, దీంతో ముంపు సమస్య తప్పదని ఆగస్టు 12న 'సాక్షి' హెచ్చరించింది. ఏమ'నాలా' అన్న శీర్షికన నాలాతో ఎదురయ్యే ముంపు తీవ్రతపై ప్రత్యేక కథనం ప్రచురించింది. అయినా అధికారుల్లో చలనం లేకుండాపోయింది.

ముంపు బాధితులను ఆదుకుంటాం: మంత్రి తలసాని

బేగంపేట, సనత్‌నగర్ డివిజన్‌లలో ముంపు ప్రాంతాలను తలసాని శ్రీనివాస్‌యాదవ్ శనివారం రాత్రి పరిశీలించారు. ముంపు బాధితులను పరామర్శించి ఆదుకుంటామని హామీనిచ్చారు.



ఆకట్టుకుంటున్న తాటిచెట్లు

ప్రకృతి సిద్ధంగా వరుసగా పెరిగిన ఈ మూడు తాటి చెట్లు స్థానికులను కనువిందు చేస్తున్నాయి. బొంరాస్‌పేట మండల పరిధిలోని దుద్యాల అటవీ ప్రాంతంలో ఈ తాటి చెట్లు ఉన్నాయి. అందమైన ఈ చెట్లను చూసి యువకులు తమ సెల్‌ఫోన్లలో బంధిస్తున్నారు.

- బొంరాస్‌పేట(కొడంగల్)

కేరళ ఆయుర్వేద క్లినిక్‌లో అగ్నిప్రమాదం

రూ.2.50 లక్షల మందులు దగ్ధం

హైదరాబాద్: చిలకలగూడ ఠాణా పరిధి పద్మారావునగర్‌లోని కేరళ ఆయుర్వే క్లినిక్‌లో శనివారం ఉదయం 8.30 గంటల సమయంలో అగ్నిప్రమాదం జరిగింది. చిలకలగూడ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యాప్రాల్ అమ్ముగూడకు చెందిన డాక్టర్ కేపీ జగదీష్‌కుమార్ పద్మారావునగర్‌లోని శివానంద ఆశ్రమం సమీపంలోని ఓ ఇంట్లో కేరళ ఆయుర్‌జ్యోతి ఆయుర్వేద క్లినిక్ మరియు పంచకర్మ సెంటర్‌ను నిర్వహిస్తున్నాడు. శనివారం ఉదయం గ్యాస్ స్టౌవ్‌పై ఆయుర్వేద మందులను మరగబెడుతున్న సమయంలో వంటగ్యాస్ లీకై మంటలు వ్యాపించాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. సికింద్రాబాద్ అగ్నిమాపక అధికారులు, చిలకలగూడ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఘటనలో రూ.2 లక్షల విలువైన ఆయుర్వేద మందులు, మరో రూ.50 వేల విలువైన ఫర్నిచర్ దగ్ధమైదని డాక్టర్ జగదీష్‌కుమార్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

గుట్టుగా లాడ్జీలో 'కల్తీ'

- పరిగిలో నెయ్యి, నూనెల తయారీ
- స్వాధీనం చేసుకున్న పోలీసులు
- కేసు నమోదు



పోలీసులు దాడి చేసింది ఈ లాడ్జీలోనే..


కల్తీ నెయ్యి ఉన్న క్యాన్లు

పరిగి: పట్టణంలో కల్తీ నెయ్యి, నూనె తయారీ సమాచారంతో కలకలం రేగింది. కొందరు స్థానికేతరులు గుట్టుగా లాడ్జీలో తయారు చేస్తున్నారు. పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన పోలీసులు శనివారం పరిగిలోని అమర్‌నాథ్ లాడ్జీపై దాడులు నిర్వహించారు. ఓ గది అనుమానాస్పదంగా ఉండి.. అందులో ఎవరూ లేకపోవడంతో తలుపులు తెరిచి చూశారు. నాలుగు క్యాన్లలో ఉన్న కల్తీ నెయ్యిని స్వాధీనం చేసుకున్నారు. సదరు గదిని అద్దెకు తీసుకున్న ముఢావత్ శంకర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ కృష్ణ తెలిపారు. తక్కువ ధరకు కల్తీ నూనే తీసుకొచ్చి అందులో కొన్ని గుర్తుతెలియని పదార్థాలు కలిపి కల్తీ నెయ్యిగా తయారు చేస్తున్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. కల్తీ నెయ్యి ఘటనలో మరో నలుగురి పాత్ర ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వారిని గుర్తించి కేసు నమోదు చేస్తామని ఎస్‌ఐ తెలిపారు.

గుట్టుగా తయారీ..

హైదరాబాద్ నగర శివారు ప్రాంతాలకు చెందిన కొందరు పరిగిలోని లాడ్జీల్లో దిగుతూ నెలలో వారం పది రోజులు ఇక్కడే మకాం వేస్తున్నట్లు సమాచారం. కల్తీ నూనెను వినియోగించి అందులో కొన్ని నిషేధిత పదార్థాలు కలుపుతూ నెయ్యిని తయారు చేస్తున్నారు. ఆ నెయ్యిని పరిగితో పాటు పరిసర మండలాలు, గ్రామాల్లో విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. దీంతోపాటు దుకాణాల్లో సైతం విక్రయిస్తున్నట్లు సమాచారం. పెద్దపెద్ద పాత్రలు వినియోగించి మరిగించడం.. లాడ్జీల్లో పొయ్యిలు ఏర్పాటు చేయడం వంటివి చూస్తుంటే ఈ తతంగం అంతా లాడ్జీ యజమానులకు తెలిసే జరుగుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కోణంలో విచారణ జరిపితే మరిన్ని విషయాలు వెలుగు చూసే అవకాశం ఉంది.

డొంక కదిలేనా....

పరిగి ప్రాంతంలో కల్తీ నెయ్యితో పాటు కల్తీ అల్లం పేస్టు, కల్తీ నూనె తదితర పదార్థాలు తయారు చేస్తున్నారనే అరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల పరిగి టీచర్స్ కాలనీలోని ఓ ఇంట్లో కల్తీ అల్లం పేస్ట్ తయారు చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు నిందితులను ఠాణాలో విచారించినట్లు సమాచారం. అయితే ఎలాంటి కేసు నమోదు చేయకుండానే వదిలేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. నిందితులను విచారించి తీగ లాగితే డొంకంతా బయటపడుతుందని పట్టణవాసులు చెబుతున్నారు. అయితే, కొందరు స్థానికులు నిందితులతో జరిపిన 'డీల్' కుదరకపోవడంతోనే పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. నిందితులు సైతం డీల్ చేసిన వ్యక్తుల వాయిస్‌ను ఫోన్‌లో రికార్డు చేసినట్లు సమాచారం.

పోలీసుల భారీ కవాతు

అనంతగిరి(వికారాబాద్): వినాయక నవరాత్రులు, బక్రీద్ పండుగల నేపథ్యంలో వికారాబాద్ పట్టణంలో శుక్రవారం పోలీసులు భారీ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా మార్చ్‌ఫాస్ట్ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎస్పీ అన్నపూర్ణ ఆదేశాల మేరకు సీఐ వెంకట్రామయ్య, ఎస్‌ఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్రామయ్య మాట్లాడుతూ.. పండుగలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వికారాబాద్ పట్టణంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మంటపాల వద్ద రాత్రి సమయంలో ప్రత్యేకంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు వివరించారు. పండుగలను అందరూ శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.

తాండూరు: పట్టణంలో శుక్రవారం పోలీసులు కవాతు నిర్వహించారు. తాండూరు డీఎస్పీ రామచంద్రుడు ఆధ్వర్యంలో 200 మంది పోలీసులు పాత తాండూరు ఘడి ప్రాంతం నుంచి కవాతు ప్రారంభించారు. పాత తాండూరు, మార్వడీ బజార్, భద్రేశ్వర్‌చౌక్, గాంధీ చౌక్, బస్వణ్ణకట్ట, ఇందిరాచౌక్, బస్టాండ్ తదితర ప్రాంతాల మీదుగా కవాతు సాగింది. వినాయక చవితి, బక్రీద్ పండగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా డీఎస్పీ రామచంద్రుడు సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ ప్రతాపలింగం, ఎస్సైలు నాగార్జున, రేణుకారెడ్డి, వెంకటేష్ ఉన్నారు.


కవాతులో డీఎస్పీ, పోలీసులు


రోడ్డుపై పరేడ్..

సెమినార్‌ను విజయవంతం చేయండి

అనంతగిరి(వికారాబాద్): దళిత్ శోషణ్ ముక్తి మంచ్ ఆధ్వర్యంలో ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు రాజ్యాంగం, సామాజిక న్యాయం, సవాళ్ల అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మైపాల్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నగరంలోని సుందరయ్య కళానిలయంలో ఉంటుందని చెప్పారు. అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బీటీ రోడ్ల ప్రతిపాదనలపై పరిశీలన

వివరాలు సేకరించిన పీఆర్ డీఈ ఉమేశ్‌కుమార్

బొంరాస్‌పేట(కొడంగల్): గిరిజన తండాలకు బీటీ రోడ్ల ప్రతిపాదనలపై అధికారులు చర్యలకు ఉపక్రమించారు. శనివారం పీఆర్ డీఈ ఉమేశ్‌కుమార్ వైస్ ఎంపీపీ దేశ్యానాయక్‌తో కలిసి మండలంలోని మహంతీపూర్ పంచాయితీ అనుబంధ మద్దిమడుగు తండా, సాలిండాపూర్ మాలకుంట తండా, మెట్లకుంట పంచాయితీలోని భోజన్నగడ్డ తండాలను సందర్శించారు. తండాలకు ఉన్న మట్టిరోడ్లను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. మండల పరిధిలో 70కి పైగా గిరిజన తండాలు ఉన్నాయని, పలు తండాలకు నేటికి రోడ్డు సౌకర్యం సక్రమంగా లేదని పీఆర్‌డీఈ ఉమేశ్‌కుమార్‌కు వైస్ ఎంపీపీ వివరించారు. అవసరమైన తండాలకు బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. త్వరలో బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదికలు పంపుతామని డీఈ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగులయ్య ఉన్నారు.


మద్దిమడుగు తండాలో మట్టి రోడ్డును పరిశీలిస్తున్న ఉమేశ్‌కుమార్

కార్యకర్తలను ఆదుకుంటాం

మర్పల్లి(వికారాబాద్): రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త.. కుటుంబానికి ఆ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షుడు సుభాష్‌యాదవ్ రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. మండల పరిధిలోని సిరిపురం గ్రామానికి చెందిన చింతలగట్టు శ్రీనివాస్ టీడీపీ కార్యకర్త. గతేడాది ఆయన రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. శ్రీనివాస్ టీడీపీలో క్రియాశీలక సభత్వం తీసుకోవడంతో పార్టీ తరపున ప్రమాద బీమా కింద రూ.2 లక్షలు మంజూరయ్యాయి. శనివారం ఈ చెక్కును పార్టీ అధ్యక్షుడు సుభాష్ యాదవ్ మృతుడు శ్రీనివాస్ భార్య అనుసూజమ్మకు అందజేశామన్నారు. మృతుడి కుటుంబానికి తమవంతు ఆదుకుంటామని తెలిపారు. కార్యకర్తలను ఆదుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దివాకర్, నాయకులు ఆగమయ్య, రవీందర్‌రెడ్డి, మర్పల్లి సర్పంచ్ పాండునాయక్ ఉన్నారు.


చెక్కు అందజేస్తున్న సుభాష్‌యాదవ్

జై జై గణేశా..

వినాయక ఉత్సవాలు జిల్లాలో భక్తి శ్రద్ధల మధ్య కనులపండువగా సాగుతున్నాయి. వాడవాడలా వెలిసిన గణనాథులతో ఆధ్యాత్మిక శోభ సంతరించు కుంది. ఆయా మండపాల్లో విశేషంగా పూజలు కొనసాగుతున్నాయి. రెండు అడుగుల పొడవు నుంచి భారీ విగ్రహాలను సైతం ఏర్పాటు చేశారు. వివిధ రకాల్లో ఆకర్షిణీయంగా మండపాలను తీర్చిదిద్దారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. సాయంత్రం వేళ ఆయా ప్రాంతాల్లోని వినాయక విగ్రహాలను దర్శించడానికి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలి వస్తుండటంతో ఎక్కడ చూసినా పండుగ వాతావరణమే కనిపిస్తోంది. ఇదిలా ఉంటే.. 'సాక్షి' పిలుపునకు అనూహ్య స్పందన కనిపించింది. 'మట్టి విగ్రహాలను నెలకొల్పాం.. పర్యావరణాన్ని రక్షిస్తాం' అంటూ చాలా మంది సెల్ఫీలతో గణనాథులను వాట్సాప్ చేశారు. - సాక్షి, నెట్‌వర్క్


అనంతగిరి: వికారాబాద్‌లోని పోలీస్ క్వార్టర్స్‌లో పూజలు చేస్తున్న కలెక్టర్, ఎస్పీ


అనంతగిరి: వికారాబాద్‌లోని ఇంద్రానగర్‌లో ఏర్పాటు చేసిన 21 అడుగుల భారీ వినాయకుడు


తాండూరులో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ కవిత..


పవన్‌గౌడ్, సబత్‌పూర్, బంట్వారం


నరేందర్ రెడ్డి, జీవన్గి, బషీరాబాద్



శివాజీ యూత్ ఉత్సవ సమితి కోనాపూర్, తాండూరు

విద్యుత్‌నగర్, వికారాబాద్



బి. అక్షయ్‌రెడ్డి, రాఘవాపూర్, పరిగి

అనిల్ యాలాల


భానుప్రకాశ్, తాండూరు



కొడంగల్ రూరల్: పర్సాపూర్‌లో పూజలు చేస్తున్న చిన్నారులు

వేణు, వికారాబాద్


ప్రీతమ్, గొల్లచెరువు, తాండూరు


ప్రదీప్‌రెడ్డి, జీవన్గి, బషీరాబాద్


సంగమేశ్వర్, నర్సాపూర్, పెద్దేముల్


అనురాధ, గొల్లచెరువు, తాండూరు


బిక్యానాయక్, వికారాబాద్


మహిపాల్, దౌల్తాబాద్



బషీరాబాద్: శాంతినగర్ కాలనీలో పూజలు చేస్తున్న భక్తులు


ప్రభాకర్‌చారీ, వికారాబాద్


అనంతకిషన్‌రావు, కొత్తగడి, వికారాబాద్


మల్లేశ్, కుధావన్‌పూర్, పరిగి


విశ్వనాథ్, తాండూరు


అజయ్, ఘనాపూర్, కుల్కచర్ల


మల్లేశ్, కరన్‌కోట్, తాండూరు


వేణు, సుభాష్‌నగర్ కాలనీ, వికారాబాద్




విరిగిపడిన కొండచరియలు

హైదరాబాద్: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మహేంద్రహిల్స్‌లో కొండచరియలు విరిగి రోడ్డుకు అడ్డుగా పడ్డాయి. కంటోన్మెంట్ 5వ వార్డులోని మహేంద్రహిల్స్ త్రిమూర్తికాలనీ, రోడ్–9 మూలమలుపు వద్ద గుట్టపై ఉన్న భారీబండరాళ్లు శనివారం తెల్లవారుజామున ఒక్కసారిగా రోడ్డుపై పడ్డాయి. కంటోన్మెంట్ సిబ్బంది జేసీబీ సహాయంతో బండరాళ్లను తొలగించారు.



ప్రకృతి ఒడిలో మోడుబారిన వృక్షం

పచ్చని చెట్లతో ఆహ్లాదంగా కనువిందు చేసే ప్రకృతి ఒడిలో మోడుబారిన ఓ వృక్షం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిత్రంలో కనిపిస్తున్న ఈ వృక్షం బషీరాబాద్ మండలం గొట్టిగాఖుర్దు గేటు దగ్గర ఉంది. వేసవిలో ప్రయాణికులు గేటు దగ్గర ఈ వృక్షం కింద కూర్చొని నీడలో సేదతీరవాళ్లు. ఇప్పుడది ఇలా మోడుబారిపోయింది.

- బషీరాబాద్(తాండూరు)

కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి

మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్

వికారాబాద్:

వచ్చే సాధారణ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలనను అంతమొందించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలని మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ అన్నారు. మండలంలోని పట్లూర్, ఘణాపూర్, మొగిలిగుండ్ల, కొంషెట్‌పల్లి, దార్గులపల్లి గ్రామాల్లో పార్టీ గ్రామ కమిటీల ఎన్నికలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన మాత్రమే సాగుతోందన్నారు. మిషన్ కాకతీయ కమీషన్ల కాకతీయగా, మిషన్ భగీరథ కేటీఆర్ దోచుకునే విధంగా పథకాలు ఉన్నాయని ఆరోపించారు. కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీంతో గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయన్నారు. ఇంటికో ఉద్యోగమిస్తామన్న కేసీఆర్ మాటలు బూటకంగా మారాయన్నారు. మైనార్టీలకు, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని వారిని మోసం చేశాడన్నారు. మైనార్టీలను మోసం చేసేందుకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ శాసనసభలో తీర్మానం చేసి పంపడం ఎంతవరకు సమంజసమన్నారు. సోనియమ్మ తెలంగాణ ఇస్తే దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని, తాను సోనియమ్మ ఇంటి ముందు కావలా కుక్కగా ఉంటానన్న కేసీఆర్ మాయమాటలు ప్రజలకు అర్థమైపోయాయన్నారు. రైతులకు ఏకకాలంలో రుణాలు మాఫీ చేయక పోవడంతో రాష్ట్రంలో 4,500 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన



కొంషెట్‌పల్లిలో మాట్లాడుతున్న ప్రసాద్‌కుమార్

ఆవేదన వ్యక్తం చేశారు. కేజీటూ పీజీ వరకు ఉచిత విద్య అని చెప్పిన కేసీఆర్ నేడు కార్పోరేటు పాఠశాలలకు కొమ్ముకాస్తున్నాడని ఆయన విమర్శించాడు. గ్రామజ్యోతి కార్యక్రమంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అరచేతిలో వైకుంఠం చూపి పేద ప్రజలకు అందే సంక్షేమ ఫథకాలను ఒక్కొటి తొలిగించే విదంగా రోజుకోక్క సర్వే చేయిస్తున్నాడని ఆయన ఆరోపించాడు. ఈ కార్యక్రమంలో బ్లాక్–2 అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్‌ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, నాయకులు నాగేష్, సురేష్, సుగ్రీవ్, వసంత్‌రావు, శఫి, రాజు, గర్నునాయక్, రమేష్‌మిత్ర, రఫోయోద్దీన్, కొంషెట్‌పల్లి సర్పంచ్ శేఖర్, బిల్‌ఖల్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు ప్రభాకర్, సంగారెడ్డి, రఘుపతిరెడ్డి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో కమిటీ కార్యవర్గాన్ని అనుభంద శాఖల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకుని నియామక పత్రాలను అందజేశారు.



వినాయక పూజలో సుభాష్‌యాదవ్

దైవచింతనను అలవర్చుకోవాలి

టీడీపీ జిల్లా అధ్యక్షుడు సుభాష్‌యాదవ్

వికారాబాద్: ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు సుభాష్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలోని హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడికి ఆయన శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఉండాలన్నారు. వినాయక మండపంలో ప్రతిదినం భజన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ పూజాలో మర్పల్లి జెడ్పీటీసీ సభ్యురాలు శోభరాణి, సర్పంచ్ పాండునాయక్, ఎంపీటీసీ సభ్యులు ఫసియోద్దీన్, శేఖర్‌యాదవ్, ఉప సర్పంచ్ స్వప్న, వార్డు మెంబర్ ఆగమయ్య భక్తులు పాల్గొన్నారు.

'కళా ఉత్సవ్' అదుర్స్

హైదరాబాద్: జానపదం, గ్రామీణ నృత్యరీతుల సమ్మేళనం ఒకవైపు... సంప్రదాయ కూచిపూడి నృత్యఝరి మరోవైపు... పాశ్చాత్య సంగీత హోరులో స్టెప్పులు ఇంకోవైపు... వెరసి భారతీయ సంప్రదాయ నృత్య ప్రదర్శనలు సందర్శకులను కట్టిపడేశాయి. స్వామి వివేకానంద సేవా సమితి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ డి.మల్లేష్‌గుప్తా స్మారక అంతర్ పాఠశాలల భారతీయ జానపద నృత్య పోటీల కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. 'కళా ఉత్సవ్' పేరిట సనత్‌నగర్‌లోని హిందూ పబ్లిక్ స్కూల్‌లో శనివారం జరిగిన ఈ పోటీల్లో నగర వ్యాప్తంగా 14 సీబీఎస్‌ఈ పాఠశాలలకు చెందిన 28 జట్ల నుంచి 340 మంది విద్యార్థులు పాల్గొని అద్భుత ప్రదర్శన కనబర్చారు. విజేతల బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ పారిశ్రామికవేత్త, జయరాజ్ స్టీల్స్ ఇస్పాట్ లిమిటెడ్ ఎండీ సజ్జన్‌కుమార్ గోయంకా బహుమతులు అందజేశారు. స్వామి వివేకానంద సేవా సమితి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షుడు, బీజేపీ క్రమశిక్షణ సంఘం రాష్ట్ర కన్వీనర్ బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్, ప్రతినిధులు చంద్రకళాయాదవ్, డాక్టర్ హెచ్ ఎన్ త్రిపాఠి, డి.చంద్రశేఖర్‌గుప్తా, సూర్యనారాయణరావు, హిందూ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ రాధిక తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు గెలుచుకున్న విద్యార్థులతో అతిథులు

తండాల అభివృద్ధికి సహకరించాలి



ఆర్థిక సాయం అందిస్తున్న రవీందర్‌నాయక్

కుల్కచర్ల(పరిగి): తండాల అభివృద్ధికి సంఘాలతో పని లేకుండా ఐకమత్యంతో సహకరించాలని అఖిల భారత బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌నాయక్ అన్నారు. మండలంలోని అంతారం పంచాయతీ పరిధిలో ఉన్న చెరువు ముందలి తండాలో వీధిలైట్ల కోసం యువకులకు రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని శనివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల్లో వివిధ సంఘాలున్నాయని, తండాల అభివృద్ధికి సంఘాలను పక్కకు పెట్టి అందరూ సహకరించాలని సూచించారు. ప్రభుత్వం ద్వారా తండాలకు రావాల్సిన నిధులకోసం ప్రజాప్రతినిధులు, అధికారులకు కలువనున్నట్లు తెలిపారు. తండాల్లో రాజకీయలకు దూరంగా ఉండి ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తండాల నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గని కార్మికులను ఆదుకుంటా: మంత్రి మహేందర్‌రెడ్డి



మంత్రి మహేందర్‌రెడ్డితో గని కార్మికులు

బషీరాబాద్(తాండూరు): బషీరాబాద్ మండలంలోని గని కార్మికులను ఆదుకుంటానని రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కొందరు గని కార్మికులు తాండూరులో మంత్రిని శుక్రవారం కలిశారు. అధికారులు దాడులు చేసి గనులు మూసేయడంతో వేలాది మంది కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని, వెంటనే గనులు తెరిపించేలా చర్యలు తీసుకోవాలని కాద్గీర, ఎక్మాయి, కొర్విచెడ్, జీవన్గీ గ్రామాల కార్మికులు మంత్రికి విజ్ఞప్తిచేశారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారని టీఆర్ఎస్ బషీరాబాద్ నాయకులు అజయ్‌ప్రసాద్ శనివారం తెలిపారు. కార్మికుల సమస్యను విన్న మంత్రి కలెక్టర్‌తో మాట్లాడి గనులు తెలిపిస్తామని హామీ ఇచ్చారన్నారు. మరోవైపు కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. కార్మికులను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. నాలుగు రోజుల్లో కార్మికుల సమస్య శాశ్విత పరిష్కారం దిశగా మంత్రి చొరవ తీసుకోనున్నారని పేర్కొన్నారు.



భలే ఐడియా..

మొక్కజొన్న పంటను అడవి పందుల నుంచి కాపాడుకునేందుకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. షాబాద్ మండలంలోని ఏట్ల ఎర్రవల్లి గ్రామంలో రైతులు మొక్కజొన్న చేనుచుట్టూ పాత చీరలను కట్టి అడవిపందుల నుంచి పంటలను కాపాడుకునేందుకు బెదురు పెడుతున్నారు. చీరలు రంగులమయంగా ఉండడంతో వాటిని చూసి అడవిపందులు భయపడి పారిపోతున్నాయి.

– షాబాద్(చేవెళ్ల):

రాజేశ్వర్‌కు మదర్ థెరిస్సా పురస్కారం

రాజేంద్రనగర్:

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.రాజేశ్వర్ నాయక్‌కు మదర్ థెరిస్సా పురస్కారం లభించింది. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ సామాజిక సేవ సంస్థ 2017సంవత్సరానికి మదర్‌థెరిస్సా మెమోరియల్ అవార్డును ఆయన ప్రదానం చేశారు.



రాజేశ్వర్ నాయక్‌కు అవార్డు అందజేసి సన్మానిస్తున్న దృశ్యం

బతుకమ్మ చీరల పంపిణీ పకడ్బందీగా చేయాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్

వికారాబాద్: బతుకమ్మ పండగకు చీరల పంపిణీని పకడ్బందీగా, ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ ఆదేశించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్లతో మాట్లాడారు. బతుకమ్మ చీరలను గ్రామాల వారిగా గోడౌన్లు, మార్కెట్ యార్డులను గుర్తించి సురక్షితంగా నిల్వ చేసుకోవాలని సూచించారు. బతుకమ్మ చీరలను రేషన్ దుకాణం జాబితా ప్రకారం పంపిణీ చేయాలని, ఆధార్ కార్డు, ఎస్ఎస్‌సీ సర్టిఫికెట్ పరిగణలోకి తీసుకోవాలని చెప్పారు. 18 ఏళ్లు నిండిన అన్ని వర్గాల పేద మహిళలకు చీరల పంపిణీ చేయాలని తెలిపారు. ప్రతి చీరకు లబ్ధిదారు నుంచి రశీదు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో చీరల పంపిణీకి పర్యవేక్షణ కమిటీలను నియమించాలని సూచించారు. హరితహారంలో నాటే ప్రతి మొక్కకు జియో ట్యాగింగ్ చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ శాఖకు నిర్దేశించిన లక్ష్యాన్ని త్వరగా అధిగమించాలన్నారు. నీటి పారుదల, ఎక్సైజ్ శాఖ లక్ష్యాలను అధిగమించేందుకు ఈత, ఖర్జూర మొక్కలను అడవులు, చెరువు గట్ల వెంట తెలిపారు. కాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ జాన్సన్, డీసీఎస్ఓ పద్మజ, డీఆర్ఓ సంధ్యారాణి, జిల్లా ఆడిట్ ఆఫీసర్ ప్రభాకర్, మార్కెటింగ్ ఏడీ చాయాదేవి, వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ దివ్య, ఇతర అధికారులు

సీపీఎస్ రద్దు చేయాలని కేంద్రమంత్రికి వినతి



కేంద్ర మంత్రి దత్తాత్రేయకు వినతిపత్రం ఇస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు

తాండూరు: సీపీఎస్ రద్దు చేసి పాత పింఛన్‌ను కొనసాగించాలని కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయను శనివారం సీపీఎస్‌ఈఏ ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. తాండూరులో ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. సీపీఎస్‌తో పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయ, ఉద్యోగులు దుర్భర జీవితాలు గడుపుతున్నారని రు. ఉద్యోగులకు పాత పించన్ విధానం అమలు చేయలాని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మంత్రి స్పందించి ఈ విషయం పార్లమెంట్‌లో చర్చిస్తానని తెలిపారు. అంతే కాకుండా మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీలు కల్వకుంట్ల కవిత, విశ్వేశ్వర్‌రెడ్డిలకు వినతి పత్రం అందించారు. అందించిన వారిలో సీపీఎస్‌ఈఏ రాష్ట్ర కార్యదర్శి చంద్రకాంత్,జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌పట్లోళ్ల, రాష్ట్ర సాహిత్య కార్యదర్శి మురహరినాథ్, బషీరాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు ముజాహీర్, నియోజకవర్గ ఇంచార్జ్ మోసిన్, పీఆర్టీయు అధ్యక్ష కార్యదర్శులు రవికాంత్, నర్సింహారెడ్డి తదితరులున్నారు.

విరివిగా ఎరువుల కొనుగోలు

కందుకూరు (ఇబ్రహీంపట్నం): మండల పరిధిలో శుక్రవారం రాత్రి 16.8 మి.మీ వర్షపాతం నమోదైయింది. దీంతో రైతులు పంటలకు ఎరువులు వేసుకోవడానికి ఫర్టిలైజర్ దుకాణాలకు శనివారం ఉదయం నుంచే తరలివచ్చారు. ఎరువులు ఉన్న దుకాణాలు, సొసైటీ వద్ద రైతులతో సందడిగా మారింది. కాగా ఎరువులు కొనుగోలు చేయడానికి ఉదయం ఒకేసారి రైతులు రావడంతో కొద్దిసేపు ఇబ్బందులు ఎదురైనా, ఆ తర్వాత లారీల్లో మరికొంత స్టాక్ రావడంతో దుకాణదారులు, రైతులు ఊపిరి పీల్చుకున్నారు. శనివారం మండలంలో యూరియా 54 టన్నులు, డీఏపీ 45 టన్నులు, పొటాష్ 29 టన్నులు, కాంప్లెక్స్ 10 టన్నులు, సూపర్ 3 టన్నులు ఉదయం అందుబాటులో ఉందని వ్యవసాయాధికారులు తెలిపారు. యూరియా కొరత ఏర్పడకుండా ఆదివారం వరకు ఫర్టిలైజర్ షాపులకు 80 టన్నులు, సొసైటీకి మరో 60 టన్నులు తెప్పిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నామన్నారు.

'ఆసరా' కోసం ఆపసోపాలు

కొన్ని నెలలుగా పింఛన్ కోసం కార్యాలయాలకు తిరుగుతున్న వృద్ధురాలు

పరిగి: ఆసరా కోసం ఓ వృద్ధురాలు అపసోపాలు పడుతోంది. పండు ముదుసలి పింఛన్ కోసం కార్యాలయాల ఎదుట పడిగాపులు కాస్తోంది. పరిగి మండలం సుల్తాన్‌నగర్‌కు చెందిన మాల అంతమ్మకు 85 ఏళ్లు. గత ప్రభుత్వ హయాంలో పింఛన్ తీసుకుంది. భర్తకు పింఛన్ వస్తుండడంతో ఇద్దరికి ఇవ్వడం సాధ్యం కాదని ఈమె పేరు జాబితా నుంచి తొలగించారు. కాగా ఏడు నెలల కిందట కిందట భర్త మృతి చెందడంతో ఇప్పుడు అంతమ్మకు పింఛన్ ఇవ్వాలి. కానీ రావడం లేదు. భర్త మరణ ధ్రువీకరణ పత్రం అందజేసి దరఖాస్తు చేసుకొని నెలలవుతున్నా పింఛన్ రావడం లేదు. మండల పరిషత్ కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతోంది. కానీ ఆమెకు పింఛన్ మంజూరు కావడం లేదు. ఆమె భర్త మృతి చెందినట్లుగా అధికారులు ఆన్‌లైన్‌లో పొందుపర్చకపోవడంతోనే అవ్వకు పింఛన్ రావడం లేదు.



పరిగి మండల పరిషత్ కార్యాలయంలో వృద్ధురాలు అంతమ్మ పడిగాపులు

29న జోనల్ స్థాయి ఖోఖో పోటీలు

దౌల్తాబాద్ (కొడంగల్) : అండర్–14, 17 విద్యార్థులకు జోనల్ స్థాయి ఖోఖో పోటీలు నిర్వహిస్తున్నట్లు కుదురుమళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాములు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దౌల్తాబాద్ మండలంలోని కుదురుమళ్లలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం పోటీలు జరుగుతుతాయని, ఆసక్తి ఉన్న విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

28, 30న క్రికెట్ క్రీడాకారుల ఎంపిక

వికారాబాద్: ఎస్‌జీఎఫ్ వికారాబాద్ జోన్ పరిధిలోని అండర్–14, 17 క్రికెట్ జట్టు సభ్యుల ఎంపిక ఈనెల 28, 30వ తేదీన నిర్వహిస్తున్నట్లు వికారాబాద్ జోన్ కార్యదర్శి నర్సింహులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్, నవాబుపేట, పూడూరు మండలాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు, ఆదర్శ, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని, ప్రతి పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థులకు మాత్రమే అవకాశమని స్పష్టం చేశారు. విద్యార్థులు పాఠశాలల బోనఫైడ్, ఆధార్ కార్డుతో హాజరు కావాలని, ఆసక్తి గల విద్యార్థులు వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్స్‌కు రావాలని సూచించారు.

మొక్కలు నాటిన ఎంపీ కవిత

మొయినాబాద్(చేవెళ్ల): నిజామాబాద్ ఎంపీ కవిత మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. వికారాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఎంపీ కవిత మొయినాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి 'జై తెలంగాణ' అని నినాదాలు చేశారు. నాటిన మొక్కలను సంరక్షించాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కొంపల్లి అనంతరెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డి.మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు ఆనంద్, సీఐ సునీత, పోలీసు సిబ్బంది ఉన్నారు.



మొయినాబాద్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎంపీ కవిత



నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : (వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00
జయ జానకి నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30





ప్రమాదపు మలుపు

అనంతగిరి: వికారాబాద్‌లోని జిల్లా పోలీస్ శిక్షణ శిబిరానికి ముందు ఉన్న పరిగి–వికారాబాద్ ప్రధాన రోడ్డులోని మూల మలుపులో ప్రమాదకరంగా ఉంది. ఈ రోడ్డులో ఆర్‌అండ్‌బీ అధికారులు ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో అటుగా వస్తున్న వాహనాలకు ఇవతలి నుంచి వస్తున్న వాహనాలు కనిపించడంలేదు. దీని వల్ల గతంలో పలు ప్రమాదాలు జరిగాయి. అయినా అధికారులు మేల్కోవడంలేదు.

Zone Guide

నిమజ్జనం కోసం ఎబ్బనూర్ చెరువును సందర్శించిన కలెక్టర్, ఎస్పీ

ధారూర్: మండలంలోని ఎబ్బనూర్ చెరువును కలెక్టర్ దివ్య, ఎస్పీ అన్నపూర్ణ శుక్రవారం రాత్రి సందర్శించారు. వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వినాయకులను నిమజ్జనం చేసేందుకు వీలుగా చెరువు పరిసరాలను వారు పరిశీలించారు. గతంలో ఈ చెరువులోనే నిమజ్జనం చేయడం వల్ల ప్రస్తుతం కూడా ఇక్కడే ఏర్పాట్లు చేయాలని వారు పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని కొంపల్లి చెరువులో నిమజ్జనం చేసేందుకు వీలుగా నీటిమట్టం లేదు. దీంతో ఎబ్బనూర్ చెరువులో నిమజ్జనం చేయాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు.

పిల్లందరికీ టీకాలు వేయించండి

కుల్కచర్ల: రుబెల్లా, తట్టు టీకాలు 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పని సరిగా వేయించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్‌ఓ చంద్రప్రకాశ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చౌడాపూర్, మక్త వెంకటాపూర్, మందిపల్, వీరాపూర్ గ్రామాలలోని పాఠశాలల్లోని విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్య వంతమైన జీవితం ఇవ్వడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ టీకాల కార్యక్రమం ఏర్పాటు చేసిందని అన్ని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. చిన్నారులకు తప్పనిసరిగా తట్టు, రుబెల్లా టీకాలను వేయించాలని సర్పంచ్‌ల సంఘం మండల ఉపాధ్యక్షుడు దయాకర్ అన్నారు. శనివారం ఎన్కేపల్లి పాఠశాలలో చిన్నారులకు టీకాలు వేయించారు.

కార్యకర్తలకు మంత్రి, ఎంపీ అభివాదం

అనంతగిరి: తాండూర్ మండలంలోని జినుగుర్తిలో ఏకలవ్య ఫౌండేషన్‌ను ప్రారంభించడానికి వెళ్తున్న కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ, టీఆర్ఎస్ ఎంపీ కవిత తమ కాన్వాయ్ ఆపి కార్యకర్తలను పలకరించారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఎదుట గల తాండూర్ ప్రధాన రోడ్డులో వాహనాన్ని ఆపి వారు కిందకుదిగారు. ఈ సందర్భంగా బీజేపీ వికారాబాద్ నాయకులు మంత్రికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శేరినర్సింగ్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, రిటైర్డు డీఎస్పీ సాయికృష్ణ, కార్యదర్శులు అమరేందర్‌రెడ్డి, మల్లేశం, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు యాదగిరి, జిల్లా మజ్దూర్ సెల్ అధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను పలకరించిన కవిత

ఏకలవ్య ఫౌండేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు వెళ్తున్న నిజామాబాద్ ఎంపీ కవిత స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శనివారం దిగి కార్యకర్తలకు అభివాదం తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజీవరావు ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం ఆమెకు ఎమ్మెల్యే శాలువా కప్పి సత్కరించారు. ఎంపీ కవిత అక్కడున్న నాయకులను పరిచయం చేసుకున్నారు. అనంతరం తాండూర్‌కు బయలుదేరి వెళ్లారు. ఎంపీని కలిసిన వారిలో టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శుభప్రద్ పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, ఎంపీపీ భాగ్యలక్ష్మి, ఎల్లారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు ముత్తాహర్ షరీఫ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా వాల్టా సభ్యులు సురేష్, కార్మిక సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, నాయకులు దత్తు , బందెల్లి, తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రితో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు

చిన్నారులకు రుబెల్లా టీకా తప్పనిసరి



విద్యార్థులకు టీకా వేస్తున్న వైద్యసిబ్బంది

వికారాబాద్:

చిన్నారులకు వ్యాధులు ధరి చేరకుండా ముందస్తు జాగ్రత్తగా రుబెల్లా టీకాలు తప్పనిసరి వేసుకోవాలని కోట్‌మర్పల్లి సర్పంచ్ మధుకర్‌రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యసిబ్బంది మిజిల్స్, రుబెల్లా టీకాలను శనివారం వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ మిజిల్స్, రుబెల్లా టీకా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కుటుంబంలో ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్లూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ నర్సింహులు, ఉపాధ్యాయులు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిగురించిన ఆశలు

మోమిన్‌పేట: ఖరీఫ్ పంటలపై సన్నగిల్లిన ఆశలు శుక్రవారం రాత్రి కురిసిన వర్షంతో చిగురించాయి. 40 రోజులుగా మండలంలోని ఆయా గ్రామాల్లో వర్షాలు కురవక రైతన్న దిగాలుచెందారు. మొదట్లో సకాలంలో వర్షాలు కురవడంతో పంట సాగు చేశారు. ఆ తర్వాత వర్షాలు సక్రమంగా కురవక పోవడంతో రైతులు నిరుత్సాహానికి గురయ్యారు. ఇటీవల కురిసిన వర్షాలు రైతులకు ధైర్యాన్ని ఇచ్చాయి. ఇప్పటికే కొంత వరకు మొక్కజొన్నకు నష్టం వాటిల్లిందని రైతులు పేర్కొంటున్నారు. మండలంలో రైతులు ఎక్కువగా వర్షాధార పంటలపైనే ఆధారపడి సాగు చేస్తున్నారు. రైతులు ఎక్కువగా వాణిజ్య పంటలు పండిస్తుండడంతో సకాలంలో సలహాలు, సూచనలు ఇవ్వకపోతే ఆర్థికంగా నష్టపోయే ప్రమాదముందని వారు వాపోతున్నారు. పత్తికి ఎర్రనల్లి, పేను, దోమ వచ్చే అవకాశాలు ఉండడంతో అధికారులు అందుబాటులో ఉండి సలహాలు, సూచనలతో అధిక దిగుబడులు సాధించేలా చర్య తీసుకోవాలని కోరుతున్నారు.



ఇంటర్వ్యూ

బుచ్చప్ప
అంశం: రెవెన్యూ సదస్సులు
తహసీల్దార్, కోట్‌పల్లి



ప్రశ్న: ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ఎలా జరిగాయి?

జవాబు: రైతుల నుంచి మంచి స్పందన వచ్చింది. దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా వచ్చాయి.

ప్రశ్న: అక్కడికక్కడే పరిష్కరించిన భూ సమస్యలు ఏమైనా ఉన్నాయా?

జవాబు: పహణీ వన్‌బీ, మాన్యువల్ పట్టా పాస్‌బుక్ కరెక్షన్స్ లాంటి చిన్న వాటిని స్పాట్‌లో సరి చేశాం. రైతుల నుంచి సమగ్రంగా సమాచారం సేకరిస్తున్నాం.

ప్రశ్న: సదస్సులు ఇంకా ఎక్కడెక్కడ నిర్వహించాల్సి ఉంది?

జవాబు: దాదాపుగా పూర్తి కావచ్చింది. కోట్‌పల్లి, కొత్తపల్లి, నాగసాన్‌పల్లి గ్రామాల్లో మిగిలి ఉంది.

ప్రశ్న: ప్రధానంగా వచ్చిన దరఖాస్తులు ఏమిటి?

జవాబు: ముఖ్యంగా విరాసత్ (పట్టా మార్పిడి) చేయాల్సినవే ఎక్కువగా వచ్చాయి.

ప్రశ్న: బీరోల్ పంచాయతీలో లిటిగేషన్ భూములు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది?

జవాబు: అవును నిజమే. ప్రభుత్వ భూములపై అక్కడ గందరగోళం నెలకొంది. గతంలో జరిగిన పొరపాట్లను సరి చేస్తున్నాం.

ప్రశ్న: మల్‌కొట్టిపల్లి నవాబుల భూములపై స్పష్టత వచ్చిందా?

జవాబు: అర్హులకు న్యాయం జరిగేలా చూస్తున్నాం. కబ్జాలో ఉండి తగిన ఆధారాలు ఉంటే తప్పకుండా పట్టాలు ఇస్తాం. ఇప్పటికే కలెక్టర్‌కు సమగ్రమైన నివేదిక అందజేశాం.

ప్రశ్న: గ్రామసభలు ఎంతవరకు విజయవంతమైనట్లు?

జవాబు: మండలంలోని ప్రతీ పంచాయతీలో గ్రామసభ విజయవంతమైంది. స్థానికుల సమస్యల పరిష్కారానికి కృషి చేశాం.

– బంట్వారం(కోట్‌పల్లి):

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy.



జనరల్ స్టడీస్
ఎకానమీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. చాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతివనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్పు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యం ఉన్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికిల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగవత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్య విధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్సీ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble



BANK POs, Clerks & Groups

8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
జీహెచ్ఎస్.

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

పదో తరగతి మ్యాథమెటిక్స్ ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1 నుంచి 7 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–1గా, 8 నుంచి 14 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్–2గా పేర్కొన్నారు.

పేపర్-1:

1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 7. నిరూపక రేఖాగణితం.

పేపర్-2:

8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు– ఛేదన రేఖలు; 10. క్షేత్రమితి; 11. త్రికోణమితి; 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}$, $5-\sqrt{3}$, $3\sqrt{2}$, $\sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు – వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు–రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు–రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు–ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు–సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు–సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కొని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలు పెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ఫ్లాంక్టన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo
bridge
forest
finger
dragon
bicycle
cricket
booties

b	o	o	t	i	e	s	i	g
b	a	h	u	v	a	q	n	o
a	h	i	p	p	o	m	e	e
s	t	e	k	c	i	r	c	l
m	e	f	i	n	g	e	r	c
d	r	a	g	o	n	w	v	y
i	b	r	i	d	g	e	l	c
z	m	d	s	a	n	w	s	i
l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి



చుక్కలు కలపండి.. రంగులు వేయండి




మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి



దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.



అమెరికాలో సరస్సుల్లో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది





త్వరపడండి! ఈరోజు మాత్రమే
కొనండి 1 పొందండి 1
ఉచితం
చెల్లించండి ₹ 1
డౌన్ పేమెంట్ ఫర్నీచర్ ఇంటికి తీసుకువెళ్ళండి మిగిలినది 24 EMIలలో చెల్లించండి
ఉచితం
రూ.19,999*
ఫర్నీచర్ కొనుగోలుపై
లియోనియా రిసార్ట్‌లో
2 రాత్రులు 3 రోజులు బస
ఉచితం
హోండా యాక్టివా-4G
రూ.99,999*
ఫర్నీచర్ కొనుగోలుపై
+
ఉచితం లియోనియా రిసార్ట్‌లో
2 రాత్రులు 3 రోజులు బస
బోడుప్పల్ షోరూం ఇప్పుడు ప్రారంభమయింది
కొనండి డ్రీమ్‌హోమ్ ప్యాకేజ్ (31 పీస్‌ల సెట్) : బ్రెజిలియన్ సోఫా 3+2+ టివి స్టాండ్ + సెంటర్ టేబుల్ + 4 కుర్చీలతో డైనింగ్ టేబుల్ + ప్రీమియం కాట్ కుషన్‌తో+10" స్ప్రింగ్ పరుపు +6 పీస్‌ల బెడ్ షీట్ సెట్+4డోర్‌ల ప్రీమియమ్ వార్డ్‌రోబ్ + 3 పీస్‌ల కిచెన్ సెట్+ 3పీస్‌ల ఫ్రైయింగ్ ఫాన్+షూ ర్యాక్ + ఉచితంగా హోండా యాక్టివా -4జి పొందండి.
EMI ₹ 4,771
MRP ₹ 2,25,000 ₹ 99,999
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
కొనండి బెవర్లి సోఫా (9 సీటర్) : 3 సీటర్ + 2 సీటర్ + దివాన్ + 1 పఫ్ఫీ మరియు ఉచితం గా సైడ్ టేబుల్ + సెంటర్ టేబుల్ పొందండి.
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
MRP ₹ 60,000 ₹ 29,999 EMI ₹ 1,431
వెరోనా సోఫా : రిక్లైనర్ సోఫా సెట్ 3+1+1 (5 సీటర్)
ఆర్ట్ లెదర్ సోఫా 3+1+1
MRP ₹ 79,900 ₹ 39,999 EMI ₹ 1,908
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
XX: టేక్‌వుడ్ సోఫాసెట్ 3+2+2 (7 సీటర్)
MRP ₹ 83,000 ₹ 23,999
లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
EMI ₹ 1,145
లండన్: ఎల్ టైప్ సోఫా (7 సీటర్) కొనండి మరియు పొందండి లియోనియో రిసార్ట్‌లో 2 రాత్రులు 3 రోజులు కోసం ఉచిత బస
MRP ₹ 65,000 ₹ 22,999 EMI ₹ 1,050
యాంటియోక్ : సాలిడ్ ఉడెన్ డైనింగ్ టేబుల్
4 సీటర్ (2 కుర్చీలు + 1 బెంచ్)
MRP ₹ 43,500 ₹ 16,999
6 సీటర్ (4 కుర్చీలు + 1 బెంచ్)
MRP ₹ 47,500 ₹ 19,999
8 సీటర్ (3 కుర్చీలు + 1 బెంచ్ + ఆర్మ్స్‌తో 2 కుర్చీలు)
MRP ₹ 76,500 ₹ 29,999
EMI ₹ 811
డైసీ కాట్
క్వీన్ సైజ్
MRP ₹ 37,998
₹ 16,999
కింగ్ సైజ్
MRP ₹ 41,998
₹ 18,999
EMI ₹ 811
డైనింగ్ టేబుల్
4 సీటర్
MRP ₹ 30,900
₹ 11,999
6 సీటర్
MRP ₹ 40,900
₹ 15,999
EMI ₹ 572
జెస్సికా : డైనింగ్ టేబుల్
4 కుర్చీలతో
MRP ₹ 18,500
₹ 7,999
6 కుర్చీలతో
MRP ₹ 26,500
₹ 10,999
EMI ₹ 382
గాంజెల్స్ : కొనండి సింగిల్ బెడ్ మరియు పొందండి ఉచితం రూ. 6,000 విలువ గల పరుపు
MRP ₹ 17,995
₹ 9,999
EMI ₹ 477
ప్రీమియం క్వాలిటీ వార్డ్‌రోబ్ : మెంబ్రేన్ ఫినిష్
ఎక్స్‌ట్రా లార్జ్ సైజ్
కొనండి 1 పొందండి 1 ఉచితం
2 డోర్
MRP ₹ 32,500
₹ 15,999
4 డోర్
MRP ₹ 46,500
₹ 26,999
EMI ₹ 763
షూ ర్యాక్
ఫెర్న్ : 2 డోర్
MRP ₹ 3,998
₹ 1,999
వీనస్ : 3 డోర్
MRP ₹ 5,998
₹ 2,999
సెంటర్ టేబుల్
క్రిస్టల్
MRP ₹ 5,500 ₹ 1,999
మొనాకో
MRP ₹ 9,500 ₹ 3,999
Buy 1 Get 1 FREE
మార్చుకోండి
మీ పాత ఫర్నీచర్ 20% వరకు తగ్గింపు
ఏదైనా కాట్ కొనండి & పొందండి పరుపు ఉచితం
ఏదైనా సోఫా సెట్ కొనండి & పొందండి సెంటర్ టేబుల్ ఉచితం
మ. 1.00 గం. లోగా షాపింగ్ చేయండి & ఆశ్చర్యకరమైన బహుమతి పొందండి
An ISO-9001:2008 Certified Company
BANTIA
Furnitures
Affordable Lifestyles Since 1955
ఉ. 11.00 ముందుగా షాపింగ్ చేయండి మరియు పొందండి అదనంగా 20% డిస్కౌంట్ కూపన్ కోడ్‌ను ఉపయోగించండి : Special20 www.bantia.in
సికింద్రాబాద్ : ✆ 040-27841562/63/65 కొంపల్లి : ✆ 93905 88000 / 27841563 అత్తాపూర్ : ✆ 32956006 / 35957007 కూకట్‌పల్లి : ✆ 23059000/32943003
ఎ.ఎస్.రావ్ నగర్ : ✆ 27141562 / 9393130908 దిల్‌సుఖ్‌నగర్ : ✆ 24556877 / 32954004 జూబ్లీహిల్స్ : ✆ 27841563/93931 30921 బోడుప్పల్ : ✆ 29704550 / 27841562/63

హలో సాక్షి..

కొడంగల్: 83411 80656
కొడంగల్ రూరల్: 949401 6488
బొంరాస్‌పేట: 9491493147
దౌల్తాబాద్: 97056 20780

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.



బొంరాస్‌పేట: మండలంలోని ఎన్కెపల్లిలోని ప్రధాన కూడలిలో సీసీ రోడ్డు లేకపోవడంతో వర్షపు నీరు నిలిచి బురదమయంగా మారింది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94940 18280

స్వీపర్లకు వేతనాలేవి?

నాలుగు నెలలుగా అందని జీతం

పట్టించుకోని అధికారులు

బొంరాస్‌పేట: ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసేస్వీప ర్లకు వేతనాలు అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. కుటుంబం గడవడం కష్టంగా మారిందని చెబుతున్నారు. మండల పరిధిలోని 20 ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లకు గత మే నెల నుంచి వేతనాలు అందడం లేదు. సర్కార్ ప్రతినెలా ఇస్తున్న రూ. 1,623తో కుటుంబం గడిచేదని, నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడంతో ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని చెబు తున్నారు. వేతనంతోపాటు పండగలకు ఇచ్చే బోనస్ సైతం అందకపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతు న్నారు. పాఠశాలకు సెలవు దినాలు ఉన్నా స్కూళ్లను ప్రతిరోజూ శుభ్రం చేస్తూ కాపలాగా ఉంటున్నారు స్వీపర్లు. వేసవి సెలవుల్లోనూ విధులు నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అన్ని పనులను తమతో చేయిస్తున్న విద్యాశాఖ జీతాలు మాత్రం అరకొరగా ఇస్తుందని ఆవే దన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తమకు వేతనాలు ఇవ్వాలని కోరుతున్నారు.



పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పార్ట్‌టైమ్ స్వీపర్

పర్మినెంట్ లేనట్లేనా?

ఉమ్మడి రాష్ట్రంలో పార్ట్‌టైం స్వీపర్లను పర్మినెంట్ చేసేం దుకు పీటీఎస్‌ల వ్యక్తిగత వివరాలు, సీనియార్టీని అప్పట్లో పరిశీలించారు. దీంతో తమను పర్మినెంటు చేస్తారని భావించి స్వీపర్లు ఆనందం వ్యక్తం చేశారు. అయితే, ప్రత్యేక రాష్ట్రంలో ఆ ఊసే లేదని తీవ్రస్థా యిలో స్వీపర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తెలం గాణ సర్కార్‌తమను క్రమబద్ధీకరిస్తుందని భావించినా తీవ్ర నిరాశనకు గురిచేస్తుందని చెబుతున్నారు.

స్వీపర్ల నియామకం ఎక్కడ?

ఏర్పుమళ్ళ, తుంకిమెట్ల, కొత్తూరు పాఠశాలల్లో స్వీపర్ పోస్టులు కొన్ని సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నాయి. కొన్ని సంవత్సరాలుగా సర్కార్ స్వీపర్ పోస్టులను భర్తీ చేయడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా సర్కార్ స్పందించి నెలనెలా జీతాలు అందించాలని స్వీపర్లు కోరుతున్నారు.

'మధ్యాహ్న' కార్మికుల సమస్యలు పరిష్కరించండి

సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన

కొడంగల్ రూరల్: మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థకు అప్పజెప్పడం సరికాదని మధ్యాహ్న భోజన కార్మికులు తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరిం చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం వంట ఏజెన్సీ మహిళలు పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా కష్టాలకు ఓర్చుకుంటూ విద్యార్థులకు భోజనం అందిస్తున్నామని చెప్పారు. కొత్తగా సర్కార్ అక్షయపాత్రకు మధ్యాహ్న భోజనం అప్పజెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వంట ఏజెన్సీ మహిళలకు కనీస వేతనం అందిస్తూ నిర్ణీత తేదీల్లో ప్రతినెలా బిల్లులు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, వంట ఏజెన్సీ మహిళలు ప్రమీల, వెంకటమ్మ, అంజమ్మ, పద్మ, సత్యమ్మ, పుష్పమాల, ఆశమ్మ, దస్తమ్మ,ఎల్లమ్మఉన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలు

లోకల్ వాయిస్

కూలీ డబ్బులు ఇవ్వాలి



హరితహారం కార్యక్ర మంలో ఉపాధి హామీ కూలీలు రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటారు. రెవెన్యూ భూముల్లోనూ పనులు చేసినా కూలీ డబ్బులు ఇవ్వడం లేదు. డబ్బుల చెల్లిం పులో జాప్యం జరుగుతుంది. కూలీ డబ్బులు ఇవ్వకపోవడంతో ఇల్లు గడ వడం కష్టంగా మారింది. వెంటనే అధికా రులు స్పందించి డబ్బులు చెల్లించాలి.

-కృష్ణయ్య, ఎన్కెపల్లి

బీటీ రోడ్డు వేయండి



బొంరాస్‌పేట మండల కేంద్రం నుంచి మెట్లకుంట మీదుగా బుర్రితండా వరకు ఉన్న మట్టిరో డ్డు ఉంది. దీనిని వెంటనే బీటీ రోడ్డుగా మార్చాలి. ప్రతి రోజూ పరిగి నుంచి ఆర్టీసీ బస్ రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ విషయంలో సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకో వాలి. వెంటనే మా సమస్యకు పరిష్కారం చూపించాలి.

-దేవేందర్‌గౌడ్, మెట్లకుంట

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

న్యూస్ బాక్స్

నిత్యం నీటి సరఫరా చేస్తాం



పనులు ప్రారంభిస్తున్న సర్పంచు

కొడంగల్: పట్టణంలో ప్రతిరోజూ తాగునీటిని సరఫరా చేయనున్నట్లు సర్పం చ్ వెంకట్‌రెడ్డి తెలిపారు. గాంధీనగ ర్‌లో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు నుంచి ఆర్యనగర్‌కు ప్రత్యేక పైప్‌లైన్ వేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈమేరకు శుక్రవారం మధ్యాహ్నం గాంధీనగర్‌లో పైప్‌లైన్ నిర్మాణానికి పూజలు చేశారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో పైప్‌లైన్ వేసి పట్టణంలోని గాంధీనగర్, ఆర్యనగర్, జులైగేరిలోని 5 వార్డులకు నిత్యం నీటిని సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు.

టీకాతో రోగాలు మాయం

బొంరాస్‌పేట:మీజిల్స్, రూబెల్లా వ్యాధుల నివారణకు చిన్నారులకు తప్పనిసరిగా టీకా వేయించాలని మండల వైద్యాధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ సూచించారు. శనివారం మండల పరిధిలోని నాందార్‌పూర్‌లో మీజిల్స్, రూబెల్లా నివారణ టీకా మందును విద్యార్థులకు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎంఆర్ టీకా మందు వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీశైలం, ఏఎన్ఎంలు ఉపాధ్యాయులు ఉన్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలపై ఉద్యమం

బొంరాస్‌పేట:కస్తూర్బా గాంధీ విద్యాలయా(కేజీబీవీ)ల్లో బోధిస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించుకునేందుకు తెలంగాణ యూటీఎఫ్ సంఘం ఆధ్వర్యంలోఉద్యమిస్తామని ఆ సంఘం మండల అధ్యక్షుడు వెన్నెల సత్యం, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట నిర్వ మించనున్న ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

దత్తాత్రేయకు సన్మానం



కేంద్రమంత్రికి బోకే అందజేస్తున్న కూరవెంకటయ్య

దౌల్తాబాద్: తాండూరుకు వచ్చిన కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయకు శనివారం మండలానికి చెందిన బీజేపీ నాయ కులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కిసా న్‌మోర్చా అధికార ప్రతినిధి కూర వెంకటయ్య తదితరులు పూలమాలలు వేసి సత్కారం చేశారు. అనంతరం కొడంగల్ నియోజకవర్గంలోని పలు సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వెంకటయ్య తెలిపారు.

ఉత్సవాలకు పోలీస్ బందోబస్తు

కొడంగల్: గణేష్ ఉత్సవాలతో పాటు వచ్చే నెల 2న బక్రీద్ పండుగ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సీఐ శంకర్, ఎస్ఐ దాస్రూనాయక్‌ల ఆధ్వర్యంలో సిబ్బందిని పట్టణంలో మోహరించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపాల్లో ఇద్దరు చొప్పున జవాన్లను ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ వివరించారు.



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

న్యూస్ బాక్స్

చౌడేశ్వరీమాత ఆలయంలో అన్నదానం



అన్నదానంలో పాల్గొన్న భక్తులు

కొడంగల్:పట్టణంలోని చౌడేశ్వరీ మాత ఆలయంలో శనివారం అన్నదానం చేశారు. ఏటా వినాయక చవితి మరుసటి రోజు అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు తెలిపారు.

ఘనంగా థెరిస్సా జయంతి వేడుకలు



మదర్‌థెరిస్సా చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

కొడంగల్ రూరల్:మదర్‌థెరిస్సా నిస్వార్థం, మానవతావాదంతో ఎంతోమంది నిరుపేదలకు సేవ చేశారని నవీన ఆదర్శ కాన్వెంట్ హైస్కూల్ ప్రిన్సిపాల్ నరేష్‌రాజ్ తెలిపారు. శనివారం పాఠశాలలో మదర్ థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది మదర్‌థెరిస్సా చేసిన సేవలను కొనియాడారు.

గురుకుల పాఠశాల భూమి సర్వే

బొంరాస్‌పేట:సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని బురాన్‌పూర్ గురుకుల బాలికల పాఠశాల నిర్మాణానికి భూసర్వే పనులు సాగుతున్నాయి. శనివారం ఇన్‌చార్జి తహసీల్దార్ రాజేందర్‌రెడ్డి, సర్వేయర్ మల్లేశ్ గ్రామ శివారులోని చెర్వు ముందలి తండా వైపు గల ప్రభుత్వ భూమిని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు.

సామూహిక సెలవును విజయవంతం చేయండి



కొడంగల్ రూరల్: సీపీఎస్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌తో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నిర్వహించే సామూహిక సెలవును విజయవంతం చేయాలని సీపీఎస్ మండల అధ్యక్షుడు క్రాంతికుమార్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, ఉద్యోగులు సెప్టెంబర్ 1న సామూహికంగా సెలవు పెట్టి జిల్లా కేంద్రంలో నిర్వహించే పాత పెన్షన్ సాధన దీక్షలో పాల్గొనాలని సూచించారు. పాత పెన్షన్ విధానం సాధించే వరకు పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి, 108 సిబ్బంది పాల్గొన్నారు.

కొలువుదీరిన గణనాథులు

దౌల్తాబాద్: నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాల్లో వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దౌల్తాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం గణనాథులను ప్రతిష్ఠించారు. నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో పూజలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలోని కుమ్మరికాలనీలో స్థానికులు మట్టిగణపతిని ఏర్పాటు చేశారు.

కొడంగల్:పట్టణంలోని కలాల్‌వాడ, వడ్డెర గల్లీ, బాకారంగేరి, గాంధీనగర్, బసవేశ్వర గుడి, అంబేద్కర్ చౌరస్తా, వినాయక చౌరస్తా, కార్గిల్‌కాలనీ, నగరేశ్వర గుడి, చౌడమ్మగుడి, లాహోటీ కాలనీ, కేశవస్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు వినాయక విగ్రహాలను ప్రతిష్టించారు. నిత్యం ఉదయం, రాత్రి సమయాల్లో పూజలు, భజనలు చేస్తున్నారు.

బొంరాస్‌పేట: మండల కేంద్రంతోపాటు దుద్యాల, గౌరారం, తుంకిమెట్ల, తదిరత గ్రామాలు, తండాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలోని భూలక్ష్మి చౌరస్తాలో వినాయక మండపాన్ని హరితహారం సందేశంతో అలంకరించారు.

కొడంగల్ రూరల్:మండల పరిధిలోని పర్సాపూర్ ఆంజనేయ స్వామి ఆలయ ఆవరణలో ఆర్‌ఎస్‌ఎస్, హిందూవాహిని ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. రావులపల్లి జంగందొడ్డి కాలనీలో, హస్నాబాద్ శివాలయం ఆవరణలో వినాయక ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణనాథులను ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో పర్సాపూర్ ఆర్‌ఎస్‌ఎస్, హిందూవాహిని సభ్యులు నవీన్, గణేష్, సాయిలు, సురేష్, హన్మంతు, శివకుమార్, హస్నాబాద్‌లో వీరశైవ సంఘం సభ్యులు, రావులపల్లిలో సహజ వనరుల మెంబర్ మొగులప్ప పాల్గొన్నారు.



దౌల్తాబాద్‌లో వినాయకుడికి చిన్నారుల పూజలు



కొడంగల్‌రూరల్: రావులపల్లి జంగందొడ్డి కాలనీలో..



కొడంగల్ : బాకారం గేరిలో మట్టి వినాయకుడు..



వడ్డెర గల్లీలో..



బొంరాస్‌పేటలో మట్టి వినాయకుడు



భూలక్ష్మి చౌరస్తాలో..



బొంరాస్‌పేటలో హరితహారం మండపం

పంటలకు జీవం పోసిన వర్షం

దౌల్తాబాద్: మండల పరిధిలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి పంటలకు జీవం పోసినట్టయింది. గత 15 రోజులుగా వానలు కురవకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈనేపథ్యంలో శుక్రవారం భారీ వర్షం కురవడంతో పత్తి, కంది, మొక్కజొన్న తదితర పంటలు కళకళలాడుతున్నాయి. కొంతకాలంగా వర్షాలు లేకపోవడంతో ఎండుముఖం పట్టిన పంటలకు భారీ వర్షం కురవడంతో కళకళలాడుతున్నాయి. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం రాత్రి మండల పరిధిలో 29.2 మిమీ వర్షం కురిసినట్లు ఏఎస్‌ఓ మల్లేష్ తెలిపారు.



కళకళలాడుతున్న కందిపంట

కళకళలాడుతున్న కంది పంట

కొడంగల్: నియోజకవర్గంలో కంది పంట కళకళలాడుతోంది. శుక్రవారం కురిసిన వర్షం పంటకు ఎంతో మేలు చేసింది. కొడంగల్, కోస్గి, బొంరాస్‌పేట, మద్దూరు, దౌల్తాబాద్ మండలాల్లో మొత్తం 53వేల హెక్టార్ల సాగులో 35వేల హెక్టార్లు కంది పంటను రైతులు సాగుచేస్తున్నారు. కొడంగల్ కందులకు కర్నూలు, తాండూరు, మహారాష్ట్ర మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. వ్యాపారులు అధిక ధరలకు కొనుగోలు చేస్తుంటారు. ఇక్కడి నల్లరేగడి భూముల్లో పండే కందులు మంచి రుచి ఉంటుందని పేరుఉంది.

హామీలు నెరవేరే వరకు పోరాటం

దౌల్తాబాద్: తెలంగాణ ఉద్యమ సమయంలో టీఆర్‌ఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని టీజేఏసీ నియోజకవర్గ కన్వీనర్ అంగడిరాయిచూర్ కిష్టప్ప పేర్కొన్నారు. శనివారం మండలంలోని యాంకి గ్రామంలో టీజేఏసీ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే కొడంగల్ నియోజకవర్గం పూర్తిగా వెనుకబడి ఉందన్నారు. అభివృద్ధి చేస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన నాయకులు ఇప్పుడు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అనంతరం గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా నరేష్, చైర్మన్‌గా బసంత్, కన్వీనర్‌గా సుదర్శన్ రెడ్డి, కోఆర్డినేటర్‌గా ఎండీ రహీం, అధికార ప్రతినిధిగా అశోక్, కోచైర్మన్‌గా కరుణాకర్, కోకన్వీనర్‌గా అజీజ్, వెంకటప్ప, కృష్ణ,, మహిపాల్ తదితరులను ఎన్నుకున్నారు.



గ్రామ కమిటీతో కిష్టప్ప తదితరులు



బాబోయ్.. కోతి మూక!



గ్రామంలో గుంపులుగా వెళుతున్న కోతులు

'కొంప'ముంచుతున్న వానర దండు
- ఇళ్లలోకి చొరబడుతున్న కోతులు
- పంటలపై దాడి. ధ్వంసం
- అయోమయంలో అన్నదాతలు
- రక్షించాలని వేడుకోలు



దోమ:

'కోతులు చేస్తున్న చేష్టలకు వ్యవసాయం చేయలేకపోతున్నాం.. ఇళ్లల్లో ఉండలేకపోతున్నాం.. గ్రామాలు వదిలి వెళ్లాల్సి వస్తోంది' అని రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సీజన్ కావడంతో పంటలు సాగుచేశారు. గ్రామాల పరిసరాల్లో తిష్టవేసిన కోతులు నారు మళ్లపై, మొక్కజొన్న కంకులను విరుచుకుని తింటున్నాయి. అంతే కాక మొలకెత్తిన పంటలను ధ్వంసం చేస్తున్నాయి. చేతి కందిన పంట నాశనం కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాగ్నా వాగు పక్కనే పలు గ్రామాలు ఉండటంతో వాగులో.. చెట్లపై ఉంటూ తరుచూ గ్రామాల్లోకి వెళ్లి ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. ఇళ్లలో చేతికందిన వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. కోతుల బెడద నుంచి పంటను కాపాడుకునేందుకు నిరంతరం ఒకరు కాపలా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.

దోమ మండల కేంద్రంతో పాటు, పాలేపల్లి, ఉదన్‌రావుపల్లి, లింగన్‌పల్లి, ఎల్లారెడ్డిపల్లి, దిర్సంపల్లి, మోత్కూర్ గ్రామాల్లో వేల సంఖ్యలో కోతులు తిష్ట వేసి పంటలను పాడుచేస్తున్నాయి. రోడ్డుపై కోతులు ఒకే దగ్గరకి చేరి వాహనదారులను, ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వాగు పరిసర ప్రాంతాల్లో కూరగాయల పంటలను సాగుచేసేందుకు అనువుగా ఉండటంతో రైతులు కూరగాయల సాగు చేసేవారు. కాని కోతుల బెడద ఎక్కువ కావడంతో కూరకాయల పంట సాగుచేయడం మానేశారు. వరి, మొక్కజొన్న తదితర పంటలను సాగుచేసినా ఆ పంటలను కూడా కోతులు ధ్వంసం చేయడంతో సాగుకు దూరమవుతున్నామని రైతులు చెబుతున్నారు.

ఇంట్లో వస్తువులు మాయం

ఇంటి తలుపులు తెరిచి ఉంచితే చాలు.. మూకుమ్మడిగా దాడి చేస్తున్నాయి. గుంపులు గుంపులాగా వచ్చి ఇంట్లో చేతికందే వస్తువులను ఎత్తుకెళుతున్నాయి. ఈ క్రమంలో వాటిని అడ్డుకుంటే ఎదురుతిరిగి భయపెడుతున్నాయి. ఇంట్లో ఒకరు ఉంటే అవి చేసే చేష్టలకి గుండె ఆగిపోయే పరిస్థితి నెలకొంది. అటవీ అధికారులు స్పందించి కోతులను ఇక్కడి నుంచి పట్టుకెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బీభత్సం సృష్టిస్తున్నాయి..



అడవుల్లో ఉండాల్సిన కోతులు గ్రామాల్లో బీభత్సం సృష్టిస్తున్నాయి. పంటలపై దాడి చేసి నాశనం చేస్తున్నాయి. పదుల సంఖ్యలో రైతులు కర్రలతో తిరగబడితే కాని పంట పొలాలను వదిలి వెళ్లడం లేదు. వేల రూపాయల పెట్టుబడిపెట్టి పంటలు సాగు చేసినా.. తీర పంట మొత్తం కోతుల పాలవుతుంది. – ఆనంద్, రైతు, పాలేపల్లి

కోతుల నుంచి రక్షించాలి



ఇళ్లలో వంట చేసుకుని భోజనం చేసే పరిస్థితి లేదు. చిన్న పిల్లల చేతిలో ఏవైనా వస్తువులున్నా లాక్కొని భయపెడుతున్నాయి. వందల సంఖ్యలో కోతులు ఇళ్లపై నుంచి వెళుతుండటంతో పెంకులు పాడవుతున్నాయి. నారుమళ్లను ధ్వంసం వేస్తున్నాయి. కోతుల నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకోవాలి.
– హరిబాబు, వైఎస్సార్‌సీపీ దోమ మండల అధ్యక్షుడు

దుమ్ము నుంచి కాపాడండి



దోమ నుంచి సుల్తాన్‌పూర్ వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా జరుగుతున్నాయి. రోడ్డుపై నీరు చల్లకుండా పనులు నిర్వహిస్తున్నారు. దీంతో వాహనాలు వెళ్తుంటే దుమ్ము లేవడంతో వాహనదారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాంట్రాక్టర్‌కు చెందిన టిప్పర్లు అతి వేగంతో వెళ్లడంతో రోడ్డు పక్కన ఉన్న పొలాలపై దుమ్ము పడి పంటలకు నష్టం వాటిల్లుతోందని రైతులు వాపోతున్నారు. - దోమ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90102 99041

పిల్లలందరికీ టీకాలు వేయించండి



కుల్కచర్ల: చౌడాపూర్‌లో టీకా వేస్తున్న ఏఎన్‌ఎం



పూడూరు: ఎన్కేపల్లి పాఠశాలలో టీకా వేస్తున్న దృశ్యం

కుల్కచర్ల:

రుబెల్లా, తట్టు టీకాలు 15 సంవత్సరాల లోపు పిల్లలందరికీ తప్పని సరిగా వేయించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్‌ఓ చంద్రప్రకాశ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చౌడాపూర్, మక్త వెంకటాపూర్, మందిపల్, వీరాపూర్ గ్రామాలలోని పాఠశాలల్లోని విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్య వంతమైన జీవితం ఇవ్వడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ టీకాల కార్యక్రమం ఏర్పాటు చేసిందని అన్ని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రాణాంతక వ్యాధుల నుంచి కాపాడండి

పూడూరు: చిన్నారులకు తప్పనిసరిగా తట్టు, రుబెల్లా టీకాలను వేయించాలని సర్పంచ్‌ల సంఘం మండల ఉపాధ్యక్షుడు దయాకర్ అన్నారు. శనివారం ఎన్కేపల్లి పాఠశాలలో చిన్నారులకు టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాలు వేయించి ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి పిల్లలను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సురేందర్,ఉపాధ్యాయులు ప్రసాద్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

అధికారులను నియమించండి



పూడూరు మండలంలో అధికారుల కొరత వల్ల పనులు జరగడం లేదు. ఒక్కో అధికారికి మూడేసి గ్రామాల బాధ్యత ఇవ్వడంతో న్యాయం చేయలేకపోతున్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ ప్రతాలు, భూముల సర్వే, ముటేషన్‌లు చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. **- జ్ఞానేశ్వర్, వికలాంగుల సంఘం జిల్లా నాయకుడు**

ప్రత్యేక నిధులు కేటాయించాలి



త్రిబుల్‌తలాక్ రద్దు చేయడం అభినందనీయం. ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన కార్యక్రమాలు ముస్లిం, మైనార్టీ వర్గాలు ఆమోదించదగ్గవిగా ఉన్నాయి. పేదముస్లింలకు ప్రత్యేక నిధులు కేటాయించి ఆర్థికంగా ఆదుకోవాలి. విద్యాపరంగా ప్రత్యేక మదర్సాలు ఏర్పాటు చేయాలి.
- రఫిక్, మైనార్టీ విద్యావంతుల వేదిక అధ్యక్షుడు

అధిక నిధులు కేటాయించాలి

పూడూరు: వెనుకబడిన పూడూరు మండలానికి అధిక నిధులు కేటాయించాలని కేంద్రమంత్రి దత్తాత్రేయకు బీజేపీజిల్లా కార్యదర్శి మల్లేశం వినతిపత్రం అందజేశారు. శనివారం వికారాబాద్‌కు వచ్చిన ఆయనను కలిసి సమస్యలు వివరించారు. జిల్లా కేంద్రానికి చేరువలో ఉన్నా.. అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందని తెలిపారు. మారు మూలగ్రామాలకు పూర్తి స్థాయిలో రోడ్లులేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధిక నిధులు కేటాయించి మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రకార్యదర్శి శేరి నర్సింగ్ రావు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి దత్తాత్రేయతో మాట్లాడుతున్న నాయకులు →



మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



వివేకం: సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30

జయ జానకి నాయక: శారద 70 ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30

నేనే మంత్రి.. నేనే రాజు: భవాని 70 ఎంఎం(పరిగి) 11.15, 2.15, 6.30, 9.30

సెల్ 9666949797

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా..



పరిగి: బాలాజీ నగర్‌లో గణనాథుని వద్ద పూజలు



పరిగి: పట్టణంలో కవాతు చేస్తున్న పోలీసులు



దోమ: పాలేపల్లిలో కొలువుదీరిన గణనాథుని వద్ద పూజలు

- ఘనంగా చవితి ఉత్సవాలు
- మంటపాల్లో కొలువుదీరిన గణనాథులు
- గ్రామాల్లో మొదలైన సందడి
- ఎటు చూసినా భజనలు, పూజలు

పరిగి:

వినాయక చవితిని శుక్రవారం పరిగి పట్టణ ప్రజలతోపాటు నియోజకవర్గ ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ముస్తాబైన మంటపాల్లో వేదపండితుల పూజల మధ్య గణనాథులు కొలువుదీరాయి. ఇళ్లల్లో ఉదయం నుంచే విగ్రహాలను ఏర్పాటు చేసుకోగా ఉత్సవ కమిటీలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో కాలనీల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను సాయంత్రం వేళ మండపాల్లో ప్రతిష్ఠించారు. ఉండ్రాళ్ల పాయసం, తదితర పిండి పదార్థాలు స్వామివారికి నైవేద్యాలు పెట్టి పూజలు చేశారు. రైతులు తమ వ్యవసాయ పనిముట్లకు నైవేద్యాలు పెట్టి సంవత్సరం పొడవునా ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆకాంక్షించారు. పరిగిలోని బాలాజీనగర్, బాహార్‌పేట్, గంజి రోడ్డు, హానుమాన్ టెంపుల్, టీచర్స్ కాలనీ, ఎస్సీ కాలనీ, శాంతి నగర్, వల్లబ్‌నగర్ తదితర కాలనీల్లో పెద్ద పెద్ద గణనాథులు కొలువుదీరారు. గ్రీన్‌మార్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరిగి మార్కెట్ యార్డులో వినాయకున్ని ప్రతిష్ఠించారు. ఆయా మండపాల్లో నిర్వహించిన వినాయకుడి పూజాకార్యక్రమాల్లో పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.



దోమ: ఊటుపల్లిలో వినాయకుడు..

భారీ బందోబస్తు...

వినాయక ఉత్సవాలను పురస్కరించుకుని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు 200 మంది అదనపు బలగాలు రప్పించారు. పరిగిలోని ఆయా కాలనీల్లో , వినాయక మండపాలు, చౌరస్తాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. డీఎస్పీ అశ్ఫక్, సీఐ నాగేశ్వర్, ఎస్‌ఐలు కృష్ణ, ఓబుల్‌రెడ్డిలు బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు.

వాడవాడలో..

దోమ: మండల పరిధిలోని పాలేపల్లి, బొంపల్లి, బడెంపల్లి, దాదాపూర్, మోత్కూర్, కొండాయిపల్లి, ఊటుపల్లి, గూడూర్ తదితర గ్రామాల్లో గణనాథులు కొలువుదీరాయి. ఆయా యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉత్సవాలు

కుల్కచర్ల: మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మండపాలను అలంకరించి విగ్రహాలను ఏర్పాటు చేశారు.ప్రత్యేక పూజలు చేశారు. శనివారం కూడ విగ్రహాల దగ్గర పూజలు నిర్వహించారు.

గ్రామాల్లో పహారా

పూడూరు: వినాయక చవితి, బక్రీద్ పండుగలు ప్రశాంతంగా జరుపుకునేలా గ్రామాల్లో పహారా నిర్వహిస్తున్నట్లు చన్గోముల్ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. పండుగల సందర్భంగా అదనంగా 10 మంది కానిస్టేబుళ్లు పోలీస్‌స్టేషన్‌కు వచ్చారని తెలిపారు. వినాయక నిమజ్జన వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో ఎలాంటి గొడవలు జరిగినా వెంటనే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

గ్రామాల్లో సందడి..

పూడూరు: మండల పరిధిలోని ఆయాగ్రామాల్లో వాడవాడలా గణనాథులు కొలువుదీరారు.

మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉండ్రాళ్లతో నైవేద్యం పెట్టి కోరికలు తీర్చాలని వేడుకున్నారు. భక్తిపాటలతో గ్రామాలు సందడిగా మారాయి.



దోమ: మండల కేంద్రంలో..



పూడూరు: పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్‌ఐ



పూడూరు: మంచన్‌పల్లిలో..



పూడూరు: ఎన్కేపల్లిలో పూజిస్తున్న నాయకులు, యువకులు

న్యూస్ బాక్స్

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



వాల్ పోస్టర్ విడుదల చేస్తున్న యూటీఎఫ్ సంఘం నాయకులు

దోమ: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధించాలని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు దశరథ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న సాముహిక సెలవు వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న ఉద్యోగులంతా సీపీఎస్ విద్రోహ దినంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలపాలని సూచించారు. సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు భరోసా కరువైందన్నారు. అనంతరం సెప్టెంబర్ 1న సెలవు కోరుతూ ఉపాధ్యాయులంతా తమ సెలవు పత్రాన్ని ఎంఆర్‌సీ కార్యాలయంలో సమర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పురందాస్, వాసురాం, శంకర్, జంగయ్య, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

యంగ్‌లీడర్స్ సేవలు భేష్

పరిగి: యంగ్ లీడర్స్ ఆధ్వర్యంలో యువత చేస్తున్న సేవలు అభినందనీయమని టీఆర్ఎస్ నాయకులు అరవింద్‌రావు, విజయ్ అన్నారు. శనివారం రంగాపూర్‌లో యంగ్‌లీడర్స్ ఆధ్వర్యంలో రక్తదానం క్యాంపును ఏర్పాటు చేశారు. రక్త దానం చేసేందుకు ముందుకు వచ్చిన వారి నుంచి ముందుగా రక్త నమూనాలు స్వీకరించారు. రక్తం ఇవ్వాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనటంతో సమాజానికి మంచి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యంగ్‌లీడర్స్ సంస్థ నాయకులు యువకులు ఆసిఫ్, చందు గ్రామస్తులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు పీఆర్టీయూ సర్వసభ్య సమావేశం

పరిగి: ప్రొగ్రెసీవ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) సర్వసభ్య సమావేశం ఆదివారం పరిగిలో నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం పరిగి మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి వీరేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు పరిగిలోని ఉన్నత పాఠశాల (1)లో సమావేశం జరుగుతుందన్నారు. ఎమ్మెల్సీ జనార్దన్‌రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పులి సరోత్తంరెడ్డి, ప్రధానకార్యదర్శి చెన్నకేశవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శివకుమార్, గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. సభ్యులందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నేడు గౌడ సంఘం సమావేశం

పూడూరు: మండల గౌడ సంఘం సమావేశాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్టు సంఘం మండల గౌరవ అధ్యక్షుడు సురేందర్‌గౌడ్ తెలిపారు. మండల పరిధిలోని ఎన్కేపల్లి హనుమాన్ మందిరం సమీపంలో గౌడసంఘం సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉదయం 11గంటలకు సమావేశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మండల నూతన కమిటీని ఎన్నుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గంగాధర్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, జ్ఞానేశ్వర్ గౌడ్, మండల గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.





కరన్‌కోట్: భజరంగదల్ యూత్ ఏర్పాటు చేసిన వినాయకుడు



తాండూరు టౌన్: పూజలో పాల్గొన్న మంత్రి మహేందర్‌రెడ్డి, నాయకులు



పెద్దేముల్: వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు

భజే గణపతిం

కొలువుదీరిన గణపయ్యలు

పల్లెపల్లెన పండుగ వాతావరణం

భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్న భక్తులు

తాండూరు టౌన్ : గణనాథుడిని పూజిస్తే విఘ్నాలు తొలగుతాయని మంత్రి మహేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వినాయక చవితి సందర్భంగా తాండూరులోని భావిగి భద్రేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన మండపంలో వినాయకుడికి మంత్రి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథ్ గౌడ్, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కరణం పురుషోత్తంరావు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజుగౌడ్, కౌన్సిలర్ పట్లోళ్ల నర్సిములు, నాయకులు పైలట్ రోహిత్ రెడ్డి, విజయ్, రవికాంత్, రఘునందన్, అనిల్, హరిగౌడ్, విఠల్ నాయక్, నరేశ్, దత్తు, రాములు ఉన్నారు.

బషీరాబాద్: వినాయక చవితి ఉత్సవాలు సంబరంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం చవితి నాడు మండపాలలో వినాయకులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. రాత్రిళ్లు మండపాల వద్ద భక్తుల భజనలు, ఆటాపాటలతో హోరెత్తించారు.

పెద్దేముల్: మండలంలోని పెద్దేముల్, మారేపల్లి, ఓగ్లాపూర్, గాజీపూర్, ఇందూరు, అడ్కిచెర్ల, తట్టెపల్లి, మంబాపూర్, కోటపల్లి, కందనెల్లితో పాటు పలు గ్రామాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

కరన్‌కోట్: వినాయకచవితి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. శుక్రవారం గణనాథుల ప్రతిష్ఠ జరగగా శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. తాండూరు మండలంలోని కరన్‌కోట్, బెల్కటూరు, చంద్రవంచ, చిట్టిఘనాపూర్, ఓగీపూర్ గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.

స్వాలంభన వినాయకుడికి పూజలు

వ్యవసాయ క్షేత్రంలో వెలసిన స్వాలంభన వినాయకుడి విగ్రహానికి కేంద్ర మంత్రి దత్తత్రేయ, రాష్ట్ర మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీలు కవిత, విశ్వేశ్వర్‌రెడ్డి, గంగరాజు ప్రత్యేక పూజలు చేశారు.

యాలాల: వినాయకచవితి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం వినాయకులను ప్రతిష్ఠించగా, శనివారం ప్రత్యేక పూజలు చేశారు. జుంటుపల్లి, కోకట్, అగ్గనూరు, దేవనూరు, పగిడియాల, రాస్నం, ముద్దాయిపేట, తిమ్మాయిపల్లి, నాగసముందర్, చెన్నారం గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.



తాండూరులో ఓ మండపం వద్ద అన్నదానంలో పాల్గొన్న భక్తులు



తాండూరు: వినాయక మండపంలో పూజలు చేస్తున్న భక్తులు

భక్తులకు అన్నదానం

తాండూరు: పట్టణంలోని వినాయక మండపంలో శనివారం యంగ్ లీడర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైలెట్ రోహిత్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. రోహిత్‌రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదానం ప్రారంభించారు. కార్యక్రమంలో యంగ్ లీడర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు మురళీకృష్ణ, ఉపాధ్యక్షుడు విజయ్, నాయకులు రఘునందన్, రవికాంత్‌రెడ్డి, రఘు, కృష్ణ, రాకేశ్, రఘు ముదిరాజ్, అశోక్, దీపక్, అనిల్ ఉన్నారు.



పెద్దేముల్: కొలువైన వినాయకుడు




కరన్‌కోట్: చంద్రవంచలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ..



కరన్‌కోట్: బెల్కటూర్‌లో జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో..



కరన్‌కోట్: చంద్రవంచలోని హనుమాన్‌గుడిలో..



బషీరాబాద్: పీఏసీఎస్ డైరెక్టర్ అజయ్‌ప్రసాద్ పూజలు



తాండూరు టౌన్: వినాయక్ చౌక్‌లో..



తాండూరు టౌన్: గాంధీచౌక్‌లో భక్తుల పూజలు



యాలాల: రాఘవపూర్‌లో భక్తుల పూజలు



యాలాల: మట్టి వినాయకుడికి భక్తుల పూజలు



మన తాండూరు
సాక్షి వికారాబాద్
ఆదివారం I ఆగస్టు I 27 I 2017

వెండితెర



నేనేరాజు నేనేమంత్రి: శాంత్‌మహల్ 11.00, 2.00, 6.00, 9.00
ఫిదా: శ్రీలక్ష్మీమహల్ 11.30, 2.30, 6.30, 9.30
నిన్నుకోరి: శ్రీనివాస: 11.00, 2.00, 6.00, 9.00
జయ జానకి నాయక: చంద్ర 11.00, 2.00, 6.00, 9.00

గని కార్మికుల కోసం పోరాడుతా

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రమేశ్

బషీరాబాద్ (తాండూరు): నాపరాతి గనుల్లో పనిచేసుకుంటూ ఉపాధి పొందుతున్న వడ్డెర, ఎస్సీ, ఎస్టీ కార్మికులు గనుల మూసివేతతో కష్టాలు పడుతున్నారని, ప్రభుత్వం కక్ష గట్టి చేసిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రమేశ్ ఆరోపించారు. కార్మికుల తరఫున పోరాటం చేస్తానని ప్రకటించారు. మండలంలోని ఎక్మాయి, నవల్గ, కొర్విచెడ్, మాసన్‌పల్లి, క్యాద్గిర, జీవన్గీ గ్రామాలకు చెందిన సుమారు వెయ్యిమంది గని కార్మికులు, సొసైటీ సభ్యులతో శనివారం ఆయన తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందల మంది గని కార్మికులు ప్రభుత్వ భూముల్లో లీజుల కోసం దరఖాస్తు చేసుకుంటే ఇంతవరకు అనుమతులు ఇవ్వలేదన్నారు. గనులే జీవనాధారంగా బతుకుతున్న గని కార్మికుల జీవనం ప్రభుత్వం ప్రశ్నార్థకంగా మార్చిందని ఆరోపించారు. గనులు బం ద్‌తో వడ్డెర కార్మికులు పస్తులు ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్‌ను సోమవారం కలిసి గనుల అనుమతుల గురించి మాట్లాడుతానని హామీ ఇచ్చారు. మంత్రి మహేందర్‌రెడ్డితో కార్మికులతో చర్చించడానికి సమయం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే మంత్రి ఇంటిని కార్మికులతో కలిసి ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం గనులను మూయించి కార్మికుల కడుపు కొడుతోందని మండిపడ్డారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకలు మల్కుడ్ నరేశ్‌మహరాజ్, రోహిత్‌మహరాజ్, వెంకటేశ్‌మహరాజ్, రాజరత్నం, ఎంపీటీసీ సభ్యుడు నరేశ్‌చౌహన్, శివప్రసాద్, రాజవర్ధన్, మునీర్, మునీందర్‌రెడ్డి, మస్తాన్, రాములు, రాము ఉన్నారు.



గని కార్మికులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

న్యూస్ బాక్స్

ఉపాధి హామీ సామాజిక తనిఖీ

కరన్‌కోట్: ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనులను పరిశీలించేందుకు సామాజిక తనిఖీ శుక్రవారం ఓగాపూర్, కరన్‌కోట్ గ్రామాల్లో జరిగింది. పని చేసినా కూడా కూలీ ఇవ్వకపోవడంతో కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు పని చేసినా మేట్లు కూలీల హాజరు సరిగ్గా వేయలేదని, పనులు అడిగినా కల్పించకపోవడంపై మండిపడ్డారు. కార్యక్రమంలో సర్పంచ్ శివకుమార్, కార్యదర్శి ఇస్మాయిల్ ఉన్నారు.

మూడెకరాల భూపంపిణీని చేపట్టాలి

వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్



యాలాల: దళితులకు మూడెకరాల భూపంపిణీలో సీఎం కేసీఆర్ మాట నిలబెట్టుకోవాలని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఒంగోని బాయి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన దళితులకు మూడెకరాల భూపంపిణీని విస్మరించారని శనివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుల గడువును పెంచాలని కోరారు. ఎస్సీ కార్పొరేషన్‌తో పాటు బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ, బడుగు బలహీన వర్గాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

నిత్యం తాగునీరు సరఫరా చేస్తాం

కొడంగల్: పట్టణంలో రోజూ తాగునీటిని సరఫరా చేయనున్నట్లు సర్పంచ్ వెంకట్‌రెడ్డి తెలిపారు. గాంధీనగర్‌లో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకు నుంచి ఆర్యనగర్‌కు ప్రత్యేక పైప్‌లైన్ వేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈమేరకు శుక్రవారం గాంధీనగర్‌లో పైప్‌లైన్ నిర్మాణానికి పూజలు చేశారు. 14వ ఆర్థిక సంఘం నిధులతో పైప్‌లైన్ వేసి గాంధీనగర్, ఆర్యనగర్, జులైగేరిలోని 5 వార్డులకు నీటిని సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు.

మదర్‌థెరిస్సా సేవలు ఆదర్శనీయం

తాండూరు టౌన్ : మదర్ థెరిస్సా సేవలు అందరికీ ఆదర్శమని లయన్స్ క్లబ్ చైర్మన్ సయ్యద్ జుల్ఫికర్ హుస్సేన్ తెలిపారు. మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కూరగాయల విక్రయదారులకు, మోచీ వారికి గొడుగులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మదర్ థెరిస్సా ఆశయాలకనుగుణంగా లయన్స్ క్లబ్ నడుస్తోందని ప్రకటించారు. రక్త, నేత్ర దాన శిబిరాలు, పలు వైద్య శిబిరాలు, సమాజ సేవ కోసం కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. అందరూ మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకుని సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి జహీర్‌అహ్మద్, వైస్ గవర్నర్ రమేశ్‌చంద్ర పండిట్, జోన్ చైర్మన్ వరప్రసాద్ గనాటే, ప్రతినిధులు మన్మోహన్ సార్డా, చంద్రశేఖర్, దామోదర్, శరణు, రవి, చంద్రకాంత్, మురళి తదితరులు పాల్గొన్నారు.



ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

ఎంపీ కవితకు ఘన స్వాగతం

తాండూరు: పట్టణానికి ఎంపీ కవిత రావడంతో టీఆర్‌ఎస్ నాయకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని మంత్రి మహేందర్‌రెడ్డి నివాసంలో ఎంపీ కవితకు తాండూరు హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సిములు, మున్సిపల్ కౌన్సిలర్ జుబేర్‌లాల, నాయకులు బిడ్కర్ రఘులతోపాటు పలువురు పూలమొక్క ఇచ్చి స్వాగతం పలికారు.



ఎంపి కవితకు పూలమొక్క అందిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

కేంద్రమంత్రి దత్తాత్రేయకు సన్మానం

దౌల్తాబాద్: తాండూరుకు వచ్చిన కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయకు శనివారం మండలానికి చెందిన బీజేపీ నాయకులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా కిసాన్‌మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కూర వెంకటయ్య తదితరులు పూలమాలలు వేసి సత్కరించారు. అనంతరం కొడంగల్ నియోజకవర్గంలోని పలు సమస్యలను కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వెంకటయ్య తెలిపారు.



కేంద్రమంత్రిని సన్మానిస్తున్న కిసాన్ మోర్చ నాయకులు

'మధ్యాహ్న' కార్మికుల ఆందోళన

కొడంగల్ రూరల్: మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థకు అప్పజెప్పడం సరికాదని మధ్యాహ్న భోజన కార్మికులు తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం వంట ఏజెన్సీ మహిళలు పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా కష్టాలకు ఓర్చుకుంటూ విద్యార్థులకు భోజనం అందిస్తున్నామని చెప్పారు. కొత్తగా సర్కార్ అక్షయపాత్రకు మధ్యాహ్న భోజనం అప్పజెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వంట ఏజెన్సీ మహిళలకు కనీస వేతనం అందిస్తూ నిర్ణీత తేదీల్లో ప్రతినెలా బిల్లులు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, వంట ఏజెన్సీ మహిళలు ప్రమీల, వెంకటమ్మ, అంజమ్మ, పద్మ, సత్యమ్మ, పుష్పమాల, ఆశమ్మ, దస్తమ్మ,ఎల్లమ్మ ఉన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న మధ్యాహ్న కార్మికులు

ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు

కొడంగల్: గణేష్ ఉత్సవాలతో పాటు వచ్చే నెల 2న బక్రీద్ పండుగ నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సీఐ శంకర్, ఎస్‌ఐ దాస్రూనాయక్‌ల ఆధ్వర్యంలో సిబ్బందిని పట్టణంలో మోహరించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపాల్లో ఇద్దరు చొప్పున జవాన్లను ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ వివరించారు.



పరిశీలిస్తున్న సీఐ శంకర్

కొనసాగుతున్న టీకాల పంపిణీ

కరన్‌కోట్: తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు ఎంఆర్ టీకాల కార్యక్రమం పంపిణీ కొనసాగుతోంది. శుక్రవారం తాండూరు మండలంలోని బెల్కటూర్, కరన్‌కోట్ గ్రామాల్లోని పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలు వేశారు.

పెద్దేముల్: మండల పరిధిలోని తట్టెపల్లిలో శనివారం శ్రీ గాయత్రి పాఠశాలల్లో చిన్నారులకు మిజిల్స్, రుబెల్లా టీకాలు వేయించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అబ్దుల్‌పాషా ఏఎన్‌ఎంతో పాటు సిబ్బంది చిన్నారులకు వేశారు. ఒకే టీకాతో రెండు వ్యాధులకు దూరం చేసేందుకు మీజిల్స్, రుబెల్లా టీకాలు పనిచేస్తాయని తెలిపారు.



కరన్‌కోట్: బెల్కటూర్‌లో టీకా సిబ్బంది



పెద్దేముల్ : తట్టెపల్లి చిన్నారులకు టీకాలు తీస్తున్న వైద్య సిబ్బంది

ఈ రోడ్డుపై ప్రయాణమెలా?



బంట్వారం: ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణం పనులు నత్తనడకన సాగుతున్నాయి. దీంతో సల్బత్తాపూర్ గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డును ఎక్కడిక్కడ తవ్వి పనులు నిలిపి వేయండతో వాహనాలు కూడా వెళ్లడంలేదు. చిన్నపాటి వర్షానికే రోడ్డంతా బురదమయంగా మారుతోంది. రెండు రోజులుగా ఆర్టీసీ బస్సులు కూడా రావడంలేదు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

న్యూస్ బాక్స్

బస్టాండ్‌లోని సమస్యలు పరిష్కరించాలి: జేఏసీ



బస్టాండును పరిశీలిస్తున్న జేఏసీ నాయకులు

మోమిన్‌పేట:

మోమిన్‌పేట బస్టాండులో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షం వల్ల బస్టాండ్ పూర్తిగా బురదమయమైంది. దీంతో జేఏసీ నాయకులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చినుకు పడితే చాలు బస్టాండ్‌లో రోడ్డు చిత్తడిగా మారుతోందన్నారు. బస్సులు బస్టాండ్‌లోకి వస్తే ప్రయాణికులు బస్సెక్కేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్వచ్ఛందగా కొంతమంది యువకులు బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రం చేస్తున్నా ఆర్టీసీ అధికారులు స్పందించడంలేదని ఆరోపించారు.

బస్టాండ్‌లోని మరుగుదొడ్లకు నీటి సదుపాయం, తాగునీటి వసతి, బస్టాండ్ సమీపంలోని సీసీ రోడ్డు నిర్మాణం తదితర పనులను చేపట్టాలని కోరారు. బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను సంబంధిత అధికారులు పట్టించుకుని వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు సిరాజోద్దీన్, కమ్మరి నారాయణ, వెంకట్, మల్లయ్య, మజార్, చందు, ఖాలేద్, లాయక్‌అలి, శుభాష్‌గౌడు, నారాయణ, రాంరెడ్డి, బ్రహ్మనంద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొలువు తీరిన గణనాథులు



అనంతగిరి: ప్రత్యేక అలంకరణలో మహా గణపతి



అనంతగిరి: ఓ ఇంట్లో వినాయకుడికి పూజలు



ధారూర్: మట్టి వినాయకుడితో చిన్నారులు



బంట్వారం: కోట్‌పల్లిలో వెలసిన గణనాథుడు



నవాబుపేట: ఎక్‌మామిడిలో భక్తుల భజనలు

అనంతగిరి: వికారాబాద్ మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితిని ఘనంగా జరుపుకొన్నారు. ఇళ్లను మామిడి తోరణాలతో అలంకరించారు. వినాయకుడికి ప్రతిష్ఠించారు. ఉండ్రాల పాశం వండి నైవేద్యం సమర్పించారు. విగ్రహాల ముందు వివిధ రకాల పత్రాలు, అనేక రకాల పండ్లు పెట్టారు. అనంతరం పూజలు చేశారు. తమ పిల్లలకు విద్యాబుద్ధులు రావాలని, చక్కగా చదువుకోవాలని మొక్కుకున్నారు. వికారాబాద్‌లో 100 పైగా మంటపాలు ఏర్పాటు చేశారు. మంటపాల వద్ద భక్తి పాటలతో భక్తి సంద్రం లో మునిగారు. వినాయక మంటపాల న్ని విద్యుత్ దీపాలతో, పలు డిజైన్లతో అందంగా అలంకరించారు. పట్టణం లోని ఇంద్రానగర్ కాలనీలో 21 ఫీట్ల భారీ వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

కలెక్టర్, ఎస్పీ ప్రత్యేక పూజలు

పట్టణంలోని పోలీస్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడికి కలెక్టర్ దివ్య దేవరాజన్, ఎస్పీ అన్నపూర్ణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతి కుమార్, ఆర్ఎస్ఐ ప్రశాంత నారాయణ్‌రాజ్, పోలీసు సిబ్బంది, వారి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని హనుమాన్ మందిరంలోని శ్రీ మహా గణపతి ఆలయంలో నవరాత్రులను పురస్కరించుని ప్రతీ రోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉదయం 6గంటలకు మహాభిషేకం, హోమం, 8.30గంటలకు మహా నివేదనం, మంగళహారతి, తీర్థప్రసాదం వితరణ ఉంటుందని అర్చకులు శ్రీధర్ శర్మ తెలిపారు.

నవాబుపేటలో..

నవాబుపేట: మండలంలోని ఎక్‌మామిడి, చిట్టిగిద్ద, ఆర్కతల, మమ్మదాన్‌పల్లి, నవాబుపేట, గంగ్యాడ, ఎల్లకొండ, లింగంపల్లి, నారెగూడ, అక్నాపూర్, చించల్‌పేట తదితర గ్రామాల్లో గణనాథుడు కొలువు దీరాడు. మంటపాల వద్ద భక్తులు భజనలు, అన్నదానం తదితర కార్యక్రమాలు చేస్తున్నారు.

మోమిన్‌పేటలో..

మోమిన్‌పేట: మండలంలోని 20 పంచాయతీల్లో గణనాధుడు వీధి వీధిన కోలువుదీరాడు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపాల్లో 106 గణనాథులను ప్రతిష్ఠించి భక్తులు పూజలు చేశారు. స్వామి వారికి ప్రీతిపాత్రమైన ఉండ్రాళ్ళు, పత్రితో పూజలు చేశారు.

ధారూరు మండలంలో..

ధారూర్: మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయకుని విగ్రహాలను వీధివీధిన నెలకొల్పారు. శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన ప్రత్యేక మంటపాల్లో గణనాథులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులు మట్టి వినాయకులను తయారు చేసి పూజలు చేస్తున్నారు.

బంట్వారం, కోట్‌పల్లి మండలాల్లో..

బంట్వారం(కోట్‌పల్లి): వినాయక చవితి పండుగను శుక్రవారం బంట్వారం, కోట్‌పల్లి మండలాల్లో భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. వాడవాడలా గణేష్ మండపాలను నెలకొల్పారు. ఎక్కడ చూసినా గణేష్ పాటలే వినిపించాయి.



అనంతగిరి: వివేకవాణిలో మట్టి వినాయకుడు



అనంతగిరి: శివాజీనగర్‌లో ప్రత్యేక పూజలు



మోమిన్‌పేట: ఏన్కతలలో ప్రతిష్ఠించిన లంబోదరుడు



వెండితెర



నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00
జయ జానకి నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30



ప్రమాదపు మలుపు

అనంతగిరి: వికారాబాద్‌లోని జిల్లా పోలీస్ శిక్షణ శిబిరానికి ముందు ఉన్న పరిగి–వికారాబాద్ ప్రధాన రోడ్డులోని మూల మలుపులో ప్రమాదకరంగా ఉంది. ఈ రోడ్డులో ఆర్‌అండ్‌బీ అధికారులు ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయ లేదు. దీంతో అటుగా వస్తున్న వాహనాలకు ఇవతలి నుంచి వస్తున్న వాహనాలు కనిపించడంలేదు. దీని వల్ల గతంలో పలు ప్రమాదాలు జరిగాయి. అయినా అధి కారులు మేల్కోవడంలేదు.

Zone Guide

నిమజ్జనం కోసం ఎబ్బనూర్ చెరువును సందర్శించిన కలెక్టర్, ఎస్పీ

ధారూర్: మండలంలోని ఎబ్బనూర్ చెరువును కలెక్టర్ దివ్య, ఎస్పీ అన్నపూర్ణ శుక్రవారం రాత్రి సందర్శించారు. వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వినాయకులను నిమజ్జనం చేసేందుకు వీలుగా చెరువు పరిసరాలను వారు పరిశీలించారు. గతంలో ఈ చెరువులోనే నిమజ్జనం చేయడం వల్ల ప్రస్తుతం కూడా ఇక్కడే ఏర్పాట్లు చేయాలని వారు పేర్కొన్నారు. పట్టణ పరిధిలోని కొంపల్లి చెరువులో నిమజ్జనం చేసేందుకు వీలుగా నీటిమట్టం లేదు. దీంతో ఎబ్బనూర్ చెరువులో నిమజ్జనం చేయాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు.

పిల్లందరికీ టీకాలు వేయించండి

కుల్కచర్ల: రుబెల్లా, తట్టు టీకాలు 15 సంవత్సరాల లోపు పిలలందరికీ తప్పని సరిగా వేయించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్‌ఓ చంద్రప్రకాశ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చౌడాపూర్, మక్త వెంకటాపూర్, మందిపల్, వీరాపూర్ గ్రామాలలోని పాఠశాలల్లోని విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్య వంతమైన జీవితం ఇవ్వడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ టీకాల కార్యక్రమం ఏర్పాటు చేసిందని అన్ని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. చిన్నారులకు తప్పనిసరిగా తట్టు, రుబేల్లా టీకాలను వేయించాలని సర్పంచ్‌ల సంఘం మండల ఉపాధ్యక్షుడు దయాకర్ అన్నారు. శనివారం ఎన్కేపల్లి పాఠశాలలో చిన్నారులకు టీకాలు వేయించారు.

కార్యకర్తలకు మంత్రి, ఎంపీ అభివాదం

అనంతగిరి: తాండూర్ మండలంలోని జినుగుర్తిలో ఏకలవ్య ఫౌండేషన్‌ను ప్రారంభించడానికి వెళ్తున్న కేంద్ర కార్మిక శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ, టీఆర్ ఎస్ ఎంపీ కవిత తమ కాన్వాయ్ ఆపి కార్యకర్తలను పలకరించారు. పట్ట ణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ఎదుట గల తాండూర్ ప్రధాన రోడ్డులో వాహనాన్ని ఆపి వారు కిందకుదిగారు. ఈ సందర్భంగా బీజేపీ వికారాబాద్ నాయ కులు మంత్రికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శేరినర్సింగ్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, రిటైర్డు డీఎస్పీ సాయికృష్ణ, కార్యదర్శులు అమరేందర్‌రెడ్డి, మల్లేశం, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు యాదగిరి, జిల్లా మజ్దూర్ సెల్ అధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను పలకరించిన కవిత

ఏకలవ్య ఫౌండేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు వెళ్తున్న నిజామాబాద్ ఎంపీ కవిత స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో శనివారం దిగి కార్యకర్తలకు అభివాదం తెలిపారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే సంజీవరావు ఆమెకు స్వాగతం పలికారు. అనంతరం ఆమెకు ఎమ్మెల్యే శాలువా కప్పి సత్కరించారు. ఎంపీ కవిత అక్కడున్న నాయకులను పరిచయం చేసుకున్నారు. అనంతరం తాండూర్‌కు బయలుదేరి వెళ్లారు. ఎంపీని కలిసిన వారిలో టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శుభప్రద్ పటేల్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, ఎంపీపీ భాగ్యలక్ష్మి, ఎల్లారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు ముత్తాహార్ షరీఫ్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా వాల్టా సభ్యులు సురేష్, కార్మిక సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, నాయకులు దత్తు , బందెల్లి, తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రితో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు

చిన్నారులకు రుబెల్లా టీకా తప్పనిసరి



విద్యార్థులకు టీకా వేస్తున్న వైద్యసిబ్బంది

వికారాబాద్:

చిన్నారులకు వ్యాధులు ధరి చేరకుండా ముందస్తు జాగ్రత్తగా రుబెల్లా టీకాలు తప్పనిసరి వేసుకోవాలని కోట్‌మర్పల్లి సర్పంచ్ మధుకర్‌రెడ్డి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యసిబ్బంది మిజిల్స్, రుబెల్లా టీకాలను శనివారం వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ మిజిల్స్, రుబెల్లా టీకా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కుటుంబంలో ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే బాగుంటందన్నారు. ఈ కార్యక్రమంలో పట్లూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ నర్సింహులు, ఉపాధ్యాయులు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిగురించిన ఆశలు



మోమిన్‌పేట: ఖరీఫ్ పంటలపై సన్నగిల్లిన ఆశలు శుక్రవారం రాత్రి కురిసిన వర్షంతో చిగురించాయి. 40 రోజులుగా మండలంలోని ఆయా గ్రామా ల్లో వర్షాలు కురవక రైత న్న దిగాలుచెందారు. మొదట్లో సకాలంలో వర్షాలు కురవడంతో పంట సాగు చేశారు. ఆ తర్వాత వర్షాలు సక్రమంగా కురవక పోవడంతో రైతులు నిరుత్సాహానికి గురయ్యారు. ఇటీవల కురిసిన వర్షాలు రైతులకు ధైర్యాన్ని ఇచ్చాయి. ఇప్పటికే కొంత వరకు మొక్కజొన్నకు నష్టం వాటిల్లిందని రైతులు పేర్కొంటున్నారు. మండలంలో రైతులు ఎక్కువగా వర్షాధార పంటలపైనే ఆధారపడి సాగు చేస్తున్నారు. రైతులు ఎక్కువగా వాణిజ్య పంటలు పండిస్తుండడంతో సకాలంలో సలహాలు, సూచనలు ఇవ్వకపోతే ఆర్థికంగా నష్టపాయే ప్రమాదముందని వారు వాపోతున్నారు. పత్తికి ఎర్రనల్లి, పేను, దోమ వచ్చే అవకాశాలు ఉండడంతో అధికారులు అందుబాటులో ఉండి సలహాలు, సూచనలతో అధిక దిగుబడులు సాధించేలా చర్య తీసుకోవాలని కోరుతున్నారు.

ఇంటర్వ్యూ



బుచ్చప్ప
అంశం: రెవెన్యూ సదస్సులు
తహసీల్దార్, కోట్‌పల్లి



ప్రశ్న: ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ఎలా జరిగాయి?

జవాబు: రైతుల నుంచి మంచి స్పందన వచ్చింది. దరఖాస్తులు కుప్పలు తెప్పలుగా వచ్చాయి.

ప్రశ్న: అక్కడికక్కడే పరిష్కరించిన భూ సమస్యలు ఏమైనా ఉన్నాయా?

జవాబు: పహణీ వన్‌బీ, మాన్యువల్ పట్టా పాస్‌బుక్ కరెక్షన్స్ లాంటి చిన్న వాటిని స్పాట్‌లో సరి చేశాం. రైతుల నుంచి సమగ్రంగా సమాచారం సేకరిస్తున్నాం.

ప్రశ్న: సదస్సులు ఇంకా ఎక్కడెక్కడ నిర్వహించాల్సి ఉంది?

జవాబు: దాదాపుగా పూర్తి కావచ్చింది. కోట్‌పల్లి, కొత్తపల్లి, నాగసాన్‌పల్లి గ్రామాల్లో మిగిలి ఉంది.

ప్రశ్న: ప్రధానంగా వచ్చిన దరఖాస్తులు ఏమిటి?

జవాబు: ముఖ్యంగా విరాసత్ (పట్టా మార్పిడి) చేయాల్సినవే ఎక్కువగా వచ్చాయి.

ప్రశ్న: బీరోల్ పంచాయతీలో లిటిగేషన్ భూములు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుంది?

జవాబు: అవును నిజమే. ప్రభుత్వ భూములపై అక్కడ గందరగోళం నెలకొంది. గతంలో జరిగిన పొరపాట్లను సరి చేస్తున్నాం.

ప్రశ్న: మల్‌శెట్టిపల్లి నవాబుల భూములపై స్పష్టత వచ్చిందా?

జవాబు: అర్హులకు న్యాయం జరిగేలా చూస్తున్నాం. కబ్జాలో ఉండి తగిన ఆధారాలు ఉంటే తప్పకుండా పట్టాలు ఇస్తాం. ఇప్పటికే కలెక్టర్‌కు సమగ్రమైన నివేదిక అందజేశాం.

ప్రశ్న: గ్రామసభలు ఎంతవరకు విజయవంతమైనట్లు?

జవాబు: మండలంలోని ప్రతీ పంచాయతీలో గ్రామసభ విజయవంతమైంది. స్థానికుల సమస్యల పరిష్కారానికి కృషి చేశాం.

– బంట్వారం(కోట్‌పల్లి):